THE ANDHRA PATRIKA-MADRAS.

త్వరపడుడు! త్వరపడుడు!
టామ్‌సాయర్ (మార్క్‌ట్వేన్) వెల 2-0-0
కాంచనద్వీపం (స్టీవెన్సన్) వెల 4-8-0
అనువాదం: పండూరి రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం: సూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No M, 1118 సంపుటం 39 సంచిక 32 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO శనివారం 3-5-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

నూతనరాజ్యాంగంకింద భారతరిపబ్లిక్ అధ్యక్షుని తొలిఎన్నిక

భారతీయులవోటింగుహక్కు పట్లసింహళధోరణి

ఢిల్లీ సభలో నెహ్రూ అధిక్షేపణ

న్యూఢిల్లీ, మే 1: "సింహళప్రభుత్వం అక్కడి భారతీయులకు ఓటింగుహక్కులు ఇవ్వకపోవడం దారుణం," అని భారతప్రధాని పండిత నెహ్రూ నేడిక్కడవిమర్శించారు

మే దినోత్సవ సందర్భంలో ఢిల్లీ కాంగ్రెసు యాజమాన్యంక్రింద జరిగిన కార్మిక సమావేశంలో ప్రసంగిస్తూ నెహ్రూ పై విధంగా అభిప్రాయపడ్డారు

ప్రధాని నెహ్రూ ఇంకా యిలా అన్నారు: "నీ దృక్పథంలో పరిశీలించి నా, సింహళభారతీయుల ఓటింగు హక్కులను తొలగించడానికి సింహళ ప్రభుత్వంతీసుకున్న నిర్ణయంతప్పు. సింహళంలోని భారతీయులు సింహళ పౌరులేకాని భారతదేశపౌరులు కారు. అందువల్ల సింహళప్రభుత్వం తమ పౌరహక్కులను రద్దుచేసి, ఈ విషయమంతటినీ పునఃపరిశీలించి, అక్కడి భారతీయులకు ఓటింగుహక్కు యివ్వగలదని ఆశిస్తున్నాను.

"ఇంతకుముందు ఒకసారి ప్రసంగిస్తూ సింహళప్రభుత్వంపై కఠినచర్యలు జరపాలని సూచించాను. ఇటీవల పరిస్థితులలో చిటికా సాధారణంగా అవలంబించే పద్ధతిసరించి ఆయన ముద్దుటించాడు అందువల్ల నే నేనివిషయంసరించి మాట్లాడుతున్నాను

"బ్రిటిష్‌వారు సామ్రాజ్యాలు ఏలిన కాలంలో ఇటి సందర్భాలలో బలం ప్రయోగించి తమ వ్యవహారాలుదక్కకెట్టుకు నేవారు. ఇండియా సామ్రాజ్యం పోయిన దేశంకాదు. ఎట్టివివాదంపరిష్కరించు కొనడానికైనా అట్టిపద్ధతులను ఇండియా అవలంబించదు సింహళ ప్రధానితీయలధిపతులలో కూడా ఇండియా అట్టిపద్ధతులు అవలంబించదు

"సింహళంలోని భారతీయులు సింహళ పౌరులేకాని, భారతపౌరులు కారు. వారికి ఓటింగు హక్కులు యిచ్చితీరాలి ఇండియా బలంప్రయోగించి బెదిరించేటి ఈ సమస్య పరిష్కారంకాదు పైగా దానివల్ల ఈ ఉభయదేశాలమధ్య మరికొన్ని కొత్తసమస్యలు ఏర్పడవచ్చు"

వోటింగుహక్కులు ఇవ్వడానికి వీలులేదని సింహళప్రధాని సమాధానం

కొలంబో, మే 1: సింహళంలో మేనెల ఆఖరువారంలో ఎన్నికలు జరుగబోతున్నాయి. కాని ఈ లంకలో స్థిరనివాసులుగా ఉంటున్న 3 లక్షల మంది భారతీయులకు వోటింగుహక్కు లేకుండా చేయబడింది వారిపేరు వోటర్ల జాబితాలలో చేర్చబడలేదు సింహళ భారతీయ కాంగ్రెసు సభ్యులు యీ కారణంచేతి సత్యాగ్రహం ప్రారంభించారు. యీ సత్యాగ్రహం ప్రారంభించి నేడు పాల్గొనబోజ సింహళ భారతీయ కాంగ్రెసు నాయకుడైన సత్యాగ్రహం గారును తొండమాను గారును చేసు సింహళ ప్రధానమంత్రి మరు డాడీ సేనానాయకు గారికి తమ కోరికలను ఒక విజ్ఞాపన పత్రములో నివేదించారు. ఎన్నికల ప్రచారంచేసి నేడే ప్రధానమంత్రి కొలంబోకు చేరిన వెంటనే విజ్ఞాపన పత్రమును స్వీకరించి సింహళప్రధాని యిలా జవాబు చెప్పారు సింహళంలోని పాతి పార్టీలు వోటు రద్దు అయింది. ఇటి భారతీయులకు వోటింగుహక్కులను యివ్వకపోవడానికి పార్లమెంటు పరూపకం కావాలి

(2-వ పేజీ చూడుడు)

ఢిల్లీలోనూ, వివిధరాష్ట్రరాజధానులలోనూ పోలింగ్ సంరంభం

మే 6-వ తేదీన వోట్లలెక్కింపు: అదే రోజున ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ, మే 2: నేటి ఉదయం 10 గంటలకు ఇక్కడి పార్లమెంటు భవనంలోను, 23 రాష్ట్ర రాజధాని నగరాలలోను ఇండియా అధ్యక్షుఎన్నికకు పోలింగు ప్రారంభమైంది ఇక్కడ ఢిల్లీలో అందరికన్న ముందుగా హిందూ మహాసభ కార్యదర్శి శ్రీ వి జి దేశ్‌పాండే ఓటు చేశారు ఆయన తరువాత కేంద్ర వర్కు శాఖామంత్రి శ్రీ ఎన్ వి. గాడ్గిల్ ఓటుచేశారు పోలింగు ప్రారంభమైన 20 నిమిషాలకు ప్రధాని పండిత నెహ్రూ పార్లమెంటు భవనానికి వచ్చారు

మద్రాసులోని ఫోర్ట్ సెంట్ జార్జి కోటలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగు కేంద్రంలో రాష్ట్ర శాసనసభ్యులు పార్లమెంటు ప్రజాప్రతినిధిసభకు, కౌన్సిల్ ఆఫ్ స్టేట్సుకు ఎన్నికైనవారూ అధ్యక్షుని ఎన్నికకై తమ వోట్లను చేశారు.

తతిమ్మా పార్లమెంటు సభ్యులలో శ్రీ బి దాస్ (ఒరిస్సా), దర్భంగా మహారాజాధిరాజు, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె గోపాలన్, అకాలీనాయకుడు సర్దార్ హుకుమ్ సింగు, శ్రీమతి సుచేతా కృపలానీ ఉన్నారు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ తిరువనంతపురం లో ఓటు చేశారు.

2 వ పేజీ చూడుడు

రాజఘాట్‌లో గాంధి మ్యూజియం

40 ఎకరాలభూమి మంజూరు

న్యూఢిల్లీ, మే 1: గాంధీ మ్యూజియం నిర్మాణానికిగాను రాజఘాట్‌లో గాంధీజీ సమాధికి సమీపంగా వున్న 40 ఎకరాలభూమి గాంధిస్తారక సంఘానికి యేర్పాటు చేయబడినది. ఢిల్లీ నగర అభివృద్ధి సంఘం బుధవారంనాడు సమావేశమై ఆ భూమి గ్రాంటుచేయడానికి నిశ్చయించినది

సాధారణ మానవ హక్కులపట్ల పాకిస్థాన్ ప్రభుత్వ నిరాదరణ

గఫర్‌ఖాన్ ప్రభృతులను వెంటనే విడుదల చేయాలని పౌరస్వాతంత్ర్య సమితి తీర్మానం

లాహోరు, ఏప్రిల్ 30: ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్, అల్లమామ్రీకీ మున్న గు రాజకీయ ఖైదీలందరినీ వెంటనే విడుదల చేయాలని పాకిస్థాన్ పౌరస్వాతంత్ర్య సమితి కోరింది.

"ప్రాథమిక మానవ హక్కులు ప్రపంచాన కంతటికి శక్తిగల ఈ హక్కులకు పాకిస్థాన్ ప్రభుత్వం కట్టుబడి వుండాలి కాని ఈ హక్కులను పాకిస్తాను సంపూర్ణంగా నిరాదరిస్తున్నది" అని గత రాత్రి జరిగిన బహిరంగసభలో ఈ సమితి వారు చేసిన తీర్మానం చెప్తున్నది

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్ సభ్యుడు సర్దార్ రామత్ కయత్ ఖాను సభాధ్యక్షతన సమిష్టి ప్రజలు, పార్టీ విభేదాలు లేకుండా పౌర స్వాతంత్ర్యాల కోసం పోరాడాలని ఉద్బోధించారు ఇటీవల పాకిస్థాన్ ప్రభుత్వం చేసిన భేదభావ చట్టాన్ని ఆయన విమర్శిస్తూ ఇటి చట్టాలు వున్నంతకాలం ప్రజలకు ప్రాథమిక మానవ హక్కులు చేకూర అవకాశంలేదనీ, ప్రభుత్వాన్ని విమర్శించినవారిందరిని సులభంగా జైలులో కుక్క వచ్చునని అన్నారు. ఇంకా ముగ్గురు ప్రముఖులు ఉపన్యసించారు.

సరిహద్దు గాంధియెడల పాక్ ప్రభుత్వ కారిన్యము

లాహోర్, ఏప్రిల్ 30. ఏప్రిల్ 24 తేదీన అపరేషను చేయించుకొన్న ఖాన్ అబ్దుల్ గఫూరుఖాను మామూలు ఆరోగ్యం పొందుతున్నారని వారి అల్లుడున్నూ సరిహద్దు రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రిన్నీ అయిన మహమ్మద్ యూనూస్‌ఖాన్ ఒక ప్రకటనలో వెలడిస్తూ ఇలా అన్నారు "గఫూరుఖాన్ ఆరోగ్యము వారి మిత్రులకు, బంధువులకు చాలా కాలంగా 'ఆందోళన కలిగిస్తున్నది మూత్రకోశద్వారగ్రంథి వాపుకు అపరేషను చేయాలని ఒక సంవత్సరం క్రిందట నే వైద్యులు చెప్పారు అపరేషను సరుయైన తిన పోదయను డాక్టరు ఖాన్ హెచ్చు తినవెంతి వుండాలని అబ్దుల్ గఫూరుఖాన్ గారు కోరారు కాని ఆయన ప్రార్థనను పాకిస్థాన్ ప్రభుత్వం అంగీకరించలేదు ఈ కారణంచేతి ఆయన ఒక సంవత్సరం

పాటు దుర్భరమైన జీవితాన్ను అనుభవించాల్సివచ్చింది ఆపరేషను తిప్పని

(2-వ పేజీ చూడుడు)

ఈస్టానియా యూనివర్సిటీపై భారతప్రభుత్వ అధ్వర్యం

హిందీభాషద్వారావిద్యాబోధనకు నిర్ణయం: కేంద్రవిద్యాశాఖనిర్ణయం

న్యూఢిల్లీ, మే 2 ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర విశ్వవిద్యాలయంగా మార్చటానికి భారత ప్రభుత్వం నిశ్చయించినది కాశీ, అలిఘర్, ఢిల్లీ విశ్వవిద్యాలయాల పద్ధతిపై ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని నడపడానికి, విద్యాబోధనకు ప్రధాన సాధనంగా హిందీభాషను ఉపయోగించడానికి కూడా ప్రభుత్వం నిశ్చయించినట్లు విద్యాశాఖ ప్రకటించినది

ఆ ప్రకటనలో ఇంకా ఇలాఉన్నది. జాతీయభాష అయిన హిందీని అభివృద్ధిపరచి, ఉత్తర దక్షిణ భారత దేశాల మధ్య మరింత సన్నిహితమైన సాంస్కృతిక సంబంధాలు పెంపొందించడానికి దక్షిణంలో ఒక కేంద్ర విశ్వవిద్యాలయం స్థాపించే విషయం కొంతకాలంగా ప్రభుత్వపరిశీలనలోఉన్నది ఇందుకుఉస్మానియావిశ్వవిద్యాలయం ఉపకరించగలదనే నిశ్చయానికి ప్రభుత్వం వచ్చినది ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రస్తుతం హైదరాబాదు ప్రభుత్వ ఆర్థిక సహాయంపై నడుస్తున్నది దానిని కేంద్ర విశ్వవిద్యాలయంగా మార్చే సమస్యనుకూలంకమంగా పరిశీలించి, ప్రభుత్వం జరుపవలసిన చర్యలు నిర్దేశించడానికి ఒక సంఘాన్ని నియమించడమైనది.

కేంద్ర సంస్థానాల శాఖకార్యదర్శి దానికి అధ్యక్షుడుగా ఉంటారు కేంద్ర విద్యా, ఆర్థికశాఖల ప్రతినిధులు ఇరువురు, హైదరాబాదు విద్యా, ఆర్థికశాఖల ప్రతినిధులు ఇరువురు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆ సంఘంలో సభ్యులుగా నియుక్తులై వారు ఈ సంఘం మూడు మాసాలలోగా భారత ప్రభుత్వానికి తన నివేదిక సమర్పించవలసిఉన్నది

చెన్నరాష్ట్రంలో తిరిగి త్వరలోనే ఎన్నికలు

శ్రీ కృష్ణమాచారిగారి అభిప్రాయం

ఉదకమండలం, మే 1: "రాజాజీ నాయకత్వంక్రింద ఉన్న కాంగ్రెసు మంత్రివర్గానికి అసెంబ్లీలో స్వల్పమైన మెజారిటీ మాత్రమే ఉన్నది అందువల్ల చెన్నరాష్ట్రంలో త్వరలో నే తిరిగి ఎన్నికలు జరుగవచ్చు"నని పార్లమెంటు సభ్యుడు శ్రీ టి టి కృష్ణమాచారిగారు నేడిక్కడ చెప్పారు

స్థానిక కాంగ్రెసు సంఘసమావేశంలో ప్రసంగిస్తు ఆయన ఇంకా ఇలా అన్నారు "రాజాజీ మంత్రివర్గం బాగానే పనిచేయగలదు అయితే ఈ మంత్రివర్గం చిరకాలం అధికారంలో ఉంటుందనే ఆశ నాకు లేదు"

గుంటూరు జిల్లా మెట్ట తాలూకాల పరిస్థితి

రెవెన్యూమంత్రి ప్రకటన

మద్రాసు, మే 2: నిమ్నోన్నత, పల్నాడు తాలూకాలలోని పరిస్థితులు రాయలసీమ పరిస్థితుల కంతమాత్రమూ తీసిపోవు వారికి అన్నివిధాలా సహాయపడవలసి ఉన్నది. ఇప్పటికి ఆరేడు గంజికేంద్రాలు నడుపబడుతున్నవి. ఇంకా ఏడెనిమిది కేంద్రాలు ప్రారంభింప ఉత్తర్వు చేసినామూ అని మద్రాసు ప్రభుత్వ రెవిన్యూ శాఖా మాత్యులు ఎం. ఎ. మూణీశ్వరేలు నాయకర్ గారు గుంటూరుజిల్లా పర్యటనానంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

మూగులకు పశ్చిడీలు తక్కావి రుణాలు, దేవవిభృతి రుణాలుగూడా ఇవ్వబడుతున్నవని మంత్రిగారు అన్నారు తమ పీల్దార్లకు ప్రభుత్వ సాహాయ్యం ఇవ్వవలసినదనే మూడ కలగూర్చి అడగ్గా ఆ ఇబ్బంది ఏమీ లేదనీ జాయింటు పట్టా ఉన్నచోట వ్యవసాయ ఇల్లు ఉన్నా బుణాలు ఇవ్వవచ్చునని ఏర్పాటు చేయించామన్నారు ధాన్యాదులు దొరకనట్లున్నా ప్రజలు కొనుక్కొనే స్థితిలో లేరని అన్నారు. ఆ ప్రాంత ప్రజల ఎత్తరిశోట విన్నా 'పంది కొండ' 'పంది కొండ' ప్రాజెక్టు త్వరగా పూర్తి తాండవిస్తోందనీ ఆ ప్రాజెక్టు వస్తే ఆ ప్రాంతీయుల కష్టాలు తీరిపోగలవని ఆశిస్తున్నారనీ నాయకర్ గారు చెప్పారు. రాయలసీమలో జరిగే సౌకర్యాలన్నీ ఇక్కడా అందగలవన్నారు

రాయలసీమలోని, పూగేలేరు ప్రాజెక్టు మరూర్చి, కోయంబత్తూరుజిల్లా ధారాపురం తాలూకా పట్టమలై ప్రాజెక్టుల పునఃపరిశీలనకు మంత్రివర్గం వారు తీర్మానించారన్నారు.

మదరాసు, మే 2. కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు, ప్రజాప్రతినిధిసభ, మదరాసు అసెంబ్లీలో మాతృభాషలో నే ప్రమాణస్వీకరణ చేయటానికి ఆలోచిస్తున్నారని పాధ్యమైనంతవరకూ మాతృభాషలో నే మాట్లాడడానికి నిర్ణయించుకున్నారని తెలుస్తోంది.



లక్షటన్నుల బియ్యం సప్లయికి చైనా సమ్మతి

త్వరలోనే ఒప్పందంపై ఉభయుల సంతకాలు

న్యూఢిల్లీ, మే 1: ఇండియాకు ఒక లక్ష టన్నుల బియ్యం సరఫరా చేయడానికి కమ్యూనిస్టు చైనా అంగీకరించినది ఈ సందర్భంలో త్వరలోనే పెకింగులో ఈ ఉభయ దేశాలమధ్య ఒక ఒడంబడిక జరుగుతుందని తెలుస్తున్నది.

భారతప్రభుత్వ ఆధారశాఖాధికారి ఒకరు చైనాప్రభుత్వంతో జరిపిన రాయబారాల ఫలితంగానే బియ్యం సరఫరాచేయడానికి చైనా అంగీకరించినది ధరకూడా సరసంగా నేఉన్నట్లు తెలుస్తున్నది చైనా క్రిందటి యేడాది ఇండియాకు ఒక లక్షటన్నుల బియ్యాన్ను ఎగుమతిచేసినది అదికాక జొన్నలు గూడా ఇండియాకు సరఫరాచేయబడినవి ఈ యేడాది చైనాలో క్రిందటి యేడాదికన్న తిక్కువపంట పండినప్పటికీ ఇండియాకు సహాయంచేసేనిమిత్తం చైనా బియ్యంసరఫరా చేయడానికి సమ్మతించినది.

రాష్ట్రాల మధ్య ఆహార ధాన్యాల రవాణా

నిర్బంధాలు తొలగించాలని మహారాష్ట్ర విజ్ఞప్తి

పూనా, మే 1 రాష్ట్రాంతర మధ్య ఆహారధాన్యాల రవాణా పై ఉన్న నిర్బంధాలు రద్దు చేయమని భారతి ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘం తీర్మానం ఒక తీర్మానంచేసినది.

ఇటీవల బొంబాయి రాష్ట్రానికి ఆహార సబ్సిడీ రద్దుచేయబడినది. ఆ సబ్సిడీ కూడా తిరిగి యివ్వవలసి నదని ప్రదేశ్ కాంగ్రెసు సంఘం కేంద్రాన్ని కోరినది. ఆహారధాన్యాల ధరలలో పెరుగుదల వల్ల దేశంలోని మధ్యతరగతి కార్మిక వర్గాల ప్రజలకు విశేష నష్టం యిబ్బందులు కలిగినవని సూచిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం మరొక తీర్మానం చేసినది. వచ్చే ఏడాదికి కూడా శ్రీ బి. యస్ హీరే అధ్యక్షుడుగా ఎన్నుకొనబడారు శ్రీ యస్. యస్ పేమాశే, శ్రీ శ్యామరావ్ పాటిల్ కార్యదర్శులుగా ఎన్నికైనారు

బియ్యం రవాణా కంట్రోలు ఉత్తర్వు

హైదరాబాదు ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, మే 1 సివిల్ సప్లయిల కమిషనరు నుంచి కాని, ప్రభుత్వంనుంచి అధికారం పొందిన కమిషరు ఉద్యోగస్థునినుంచి కాని పర్మిట్లు తీసుకోకుండా బస్తా, బియ్యం, గోధుమలు వగైరాలన్ని ఆహారధాన్యాలఎగుమతి దగుమతులూ, లోనాటిరవాణాలూ నిషేధించే హైదరాబాదు నిర్బంధ కట్టుబాటు రవాణా కంట్రోలు ఉత్తర్వు (1952) ను హైదరాబాదు ప్రభుత్వం వారు జారీచేశారు. కమిషనరు లేని ప్రాంతాలలో, కలెక్టరు నుంచి కూడా, యీ నిర్దిష్ట కట్టుబాటులు తీసుకొనే పద్ధతి నిజమైన ప్రయాణీకులకు యీ ఉత్తర్వు అన్వయించదు.

దేశంలో బంజరుభూమిసాగుకు ప్రత్యేకసంస్థ ఏర్పడే సూచన

న్యూఢిల్లీ, మే 1: దేశమునందలి బంజరుభూమిని సాగులోనికి తీసుకొని రావడానికి 'లాండ్ డెవలప్‌మెంటు బోర్డు' అనుపేరి ఒకసంస్థ స్థాపిస్తున్నట్లు త్వరలో భారత ప్రభుత్వం వారు ప్రకటిస్తారు. ప్రారంభిమున ఈ సంస్థ వింధ్యప్రదేశమునందలి మిగాపితభూమిపై వున్న 1,25,000 ఎకరాల బంజరుభూమిని సాగులోనికి తీసుకొని వచ్చి తదనాంతర అక్కడి కాండికిపు లక్ష్య ఆవాసాలు కల్పిస్తుంది. ఆ ప్రాంతంలో మలేరియా నివారణకు యిది పరిశీలన తర్వాలు ప్రారంభిస్తైనది. ఆ ప్రాంతంలో అమరకంటల్ అనే ప్రదేశము పర్వతి ఆరోగ్యకేంద్రము నువుతుంది. కపిధార జలపాతంక్రింద ఒక పరస్సు నిర్మిస్తారు

ఈ సంస్థకు ఆ వార్త వ్యవసాయశాఖ మంత్రి అధ్యక్షుడు, కేంద్ర ట్రాక్టర్ సంస్థ అధ్యక్షుడు, శ్రీ సి వి పరమేశ్వరన్ కార్యదర్శి, వింధ్యప్రదేశ్ ఆహారశాఖమంత్రి కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ అదనపు సెక్రటరీ, శ్రీ దాతార్ సింగారలు సభ్యులుగా వుంటారు.

గంటల పంచాంగం

సుందర సంవత్సర వైశాఖ శుక్ల నవమి
1953 మే 8 శనివారం
శుభసమయము రా 1-1 అర్థరాత్రి 8-48వర్జ్యం
రా 10-4 ల 11-51 వ.
శుక్ల దశమి మే 4 ఆదివారం
అశ్వని దశమి రా 2-21 నుండు వ 11-24
వర్జ్యం రా 8-8 ల 9-58 వ

ఆంధ్రపత్రిక
ఒక్క రేయని యీ పరిరక్షించవలసినది.
యుక్తిమంతుడు తన మనస్సును కలిగి ఆ
కాలంబు నవనీతమునకి వరాయణుడు
కరకమలధర్మవలయము కెల్లన్ (మహాభారతము)

సుందర సం॥ వైశాఖ శుక్ల నవమి
శనివారం

గుంటూరు జిల్లా మెట్టతాలూకాలు

గుంటూరుజిల్లాలోని మెట్ట తాలూకాలను రాయలసీమ ఆర్థిక అభివృద్ధి సంఘ పరంగా వుంది ఆ ప్రాంతాల అభివృద్ధిని సాధించవలసి వుంటుందని రాష్ట్ర రివెన్యూ మంత్రి మాణిక్యవేలునాయకర్ నాలుగు రోజుల క్రితం వినుకొండలో ప్రకటించారు పల్నాడు, ఒంగోలు తాలూకాలను కర్నూలులో కొంత ప్రాంతాన్ని, నెల్లూరు జిల్లాలో కొంత ప్రాంతాన్నీ చేర్చి ఒక ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలనే అంశం చాలాకాలంగా వుంటున్నది. ఈ మెట్ట తాలూకాలన్నింటినీ చేర్చి ఒక జిల్లాగా ఏర్పాటుచేస్తే ఆ ప్రాంతాల అభివృద్ధికి ఎక్కువ అవకాశం ఉంటుందనే విషయంలో భిన్నాభిప్రాయం లేదు.

ఈ ప్రతిపాదన ప్రాతిపదికగా రాష్ట్ర రివెన్యూమంత్రి, ఈ వెనుకబడిన ప్రాంతాలను రాయలసీమ అభివృద్ధిసంఘ పరంగా వుంచడంలో సంతృప్తిపొందక, ఒక క్రొత్త జిల్లాను ఏర్పాటు చేసి ఆ జిల్లాను కూడా ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతంగా పరిగణించి, అభివృద్ధిసంఘపరంగా ఆ ప్రాంత అభివృద్ధికి దోహదం చేయడం అన్నివిధాలా వాంఛనీయం గుంటూరుజిల్లాలోని మెట్ట తాలూకాల్లో పరిస్థితులు ఎంత దుర్భరంగా వున్నదీ, గుంటూరు పట్టణ నీటిసప్లయి సమస్య ఎంత తీవ్రంగా వుంటున్నదీ స్వయంగా చూచి వచ్చిన రివెన్యూమంత్రిగారు తాలూకాలను కర్నూలు జిల్లాలో కలపడం లేకుండా ఈ మార్పును అమలుజేయడానికి అవసరమైనదర్యాప్తు తీసుకోగలరని ఆశిస్తున్నాం

ఈ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి సంబంధించిన ఈ పథకం అమలుకు వచ్చేముందు; ఇప్పటికీ వ్యవధి ఆ ప్రాంతాల్లో సదుపాయాలను కల్పించవలసివుంటుంది ఇప్పటి పరకూ ఆ ప్రాంతాల్లో ప్రభుత్వ అధ్వర్యాన సహాయక కార్యక్రమాలు చెప్పుకోతగినంతగా జరగలేదు. ఆ తాలూకాలను తిరుగుణం చూస్తే ప్రాంతంగా ప్రకటించాలని, అదటి పరిస్థితులను స్వయంగా చూచివచ్చిన వారందరూ హెచ్చరిస్తున్నారు చూస్తుప్రాంతంగా ప్రకటించినా ప్రకటించకపోయినా ఆ ప్రాంతంలో ఇప్పటికంటే హెచ్చు స్థాయిలో, త్వరితంగా సహాయక కార్యక్రమాలు సాగవలసి వుంది. అనేక గ్రామాలను ప్రజలు ఖాళీచేసి వెళ్ళిపోవడం జరుగుతూ వుంది. తాయిలసీమలోవలెనే ఇక్కడా నీటి కరువు హెచ్చుగావుంది నీటి కరువును పరిష్కరించేందుకు రాయలసీమలోవలెనే ఇక్కడా శీఘ్రంగా పని ప్రారంభం కావాలి రివెన్యూ మంత్రి స్వయంగా పరిస్థితి తెలుసుకొన్నందున సహాయక కార్యక్రమాలను ప్రారంభించడంలోగాని, ప్రస్తుతం జరుగుతూవున్న పనులను తీవ్రతరం చేయడంలోగాని ఎట్టి జాప్యమూ వుండదనే ఆశింపవచ్చును.

అమెరికా ఉక్కుపారిశ్రామికుల అభ్యర్థన

అప్పీల్‌కోర్టు నిరాకరణ

వాషింగ్టన్, మే 1: ఉక్కు పరిశ్రమలలో పనిచేసే కార్మికుల వేతనాలను పెంచటంగాని, వేరే ఇతర సౌకర్యాలేవీ కల్పించటంగాని చేయకూడదని ప్రభుత్వానికి ఆదేశించవలసిందిగా కోరుతూ, అమెరికా ఉక్కుపరిశ్రమదారులు దాఖలుచేసిన పిటిషన్‌ను అప్పీల్సుకోర్టువారు ఈవేళ త్రోసివేశారు.

ఉక్కుపరిశ్రమలను ప్రభుత్వం వెంటనే మళ్ళీ స్వంతిదార్లకు అప్పగించి వేయాలని ఫెడరల్ జడ్జి పైన చెప్పిన తీర్పుపై అప్పీల్సుకోర్టు అంతిమముందే "స్టే ఆర్డరు" జారీచేసివుంది జడ్జిపైన తీర్పుపై ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలుచేసింది. సుప్రీంకోర్టు ఈ అప్పీలును విచారించి తీర్పుచెప్పేవరకు, ఉక్కుపరిశ్రమల ప్రభుత్వం స్వంతదార్లకు అప్పగించవసరం లేదని అప్పీల్సుకోర్టు "స్టే ఆర్డరు"లో స్పష్టం చేసింది. ఉక్కుపరిశ్రమలపై ప్రభుత్వ యాజమాన్యానికి ప్రస్తుతం ఏవిధంగా రాకుండా "స్టే ఆర్డరు" జారీ అయిందగుక కార్మికుల వేతనాలు అప్పటికే తొందరపడి తాము పెంచదలచుకోలేదని ప్రభుత్వ వాణిజ్యశాఖామంత్రి చార్లెస్ సాయర్ నేడొక ప్రకటన చేశారు.

"స్టే ఆర్డరు జారీ అయినప్పటికీ కార్మికులు సమ్మె విరమిస్తారని అంతా ఆశించారు. గాని అలా నిరాశే అయింది కార్మికులు ఇంతలో మళ్ళీ పనులోకి తిరిగివచ్చే సూచనలేమీ కన్పించటంలేదు. అంతర్జాతీయ కార్యాలయంనుంచి ఉత్తర్వులు వచ్చేవరకూ సమ్మె జరుగుతూనే వుంటుందని ఉక్కుపనివారల యూనియన్ ఉద్యోగి ఒకడు వెల్లడిచేశాడు. అధ్యక్షుడు ట్రూమన్ ఈవేళ ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ సుప్రీంకోర్టుగూడా పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనపరుచుకోవటం న్యాయవిరుద్ధం అని తీర్పుచెప్పేటయితే, అతీర్పుకు తాను తప్పనుండా కట్టుబడి వుంటానని అన్నాడు.

దేశ శ్రేయస్సునుబట్టి సమే ప్రభుత్వం ఉక్కుపరిశ్రమలను స్వాధీనపరుచుకోవలసివచ్చింది, నియంతిను కాబాలనే ఉద్దేశ్యం కాకుండాలోకాలేదు, కేవలం వినోదంకోసం దేనినీ చేయలేదు." అని అయన స్పష్టంచేశాడు.

టిబెట్‌కు ధాన్యం రవాణా

భారత ప్రభుత్వానికి చైనా అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 1: టిబెట్‌లో కొరత తీర్చడానికై వివిధరకాల ప్రజావసర సరకులు, ముఖ్యంగా ఆహారధాన్యాలు పెద్దమొత్తంలో ఇండియామీదుగా టిబెట్‌కు సరఫరా చేయదలుస్తున్నట్లు చైనా ప్రభుత్వం ఇండియాకు సూచించినదని తెలుస్తున్నది. వచ్చే కొలది మాసాలలో మొత్తం పదివేలటన్నుల ఆహారధాన్యాలు, ఇతరసరకులు కిక్కింగుండా టిబెట్‌కు పంపాలని చైనా తలుస్తున్నదట.

ఆ సరుకులలో లాసాకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి బ్రిటన్‌నుండి దిగుమతిచేసిన హైడ్రో ఎలక్ట్రిక్ పరికరాలు కూడా ఉన్నవి. బూట్సు, తివ్వుగోలలు, రహదారి నిర్మాణానికి అవసరమైన పరికరాలకూడా చైనా ప్రభుత్వం కాలింపాంగు, కలకత్తాల లోని సంస్థలకు ఆర్డర్లు ఇచ్చినదట. చైనా అభ్యర్థనను భారతి ప్రభుత్వం పరిశీలిస్తున్నది

ఏ నాడూ టిబెట్‌కు ఇండియా మీదుగానే సరకుల సరఫరా జరుగుతున్నది. లాసాకు సమీపంగా చైనాలో ఉన్న రైల్వేస్టేషన్‌నుండి అక్కడికి సరకులు చేరుకొనడానికి మూడువేలమైళ్ళు పట్టుతుంది కాని, కలకత్తాలకు కాకలలోను, అక్కడినుండి సరిహద్దులో ఉన్న కాలింపాంగుకు రైలుమార్గంద్వారా, అక్కడినుండి కందరగాడిదలపై లాసాకు సరకులు పంపడానికి ఏమువారాలు మాత్రమే పట్టుతుంది. అయితే ఈ మార్గం మీదుగా లాసాకు పదిటన్నుల సరకులు కన్న ఎక్కువ పంపడం సాధ్యం కాదని ఇక్కడివారు చెబుతున్నారు.

విద్యామంత్రి పర్యటన రద్దు

మదరాసు, మే 2 డాక్టర్ యం వి కృష్ణారావుగారు మే 4 వ తేదీని విజయవాడ ప్రయాణం రద్దు చేసుకొన్నారు.

మద్రాస్ స్పీకర్, రిపబ్లిక్ అధ్యక్ష ఎన్నికలలో కృషికర్ పార్టీ వైఖరి

ఆంధ్రప్రాంత కార్యవర్గ సమావేశంలో నిర్ణయం

మదరాసు, మే 2: ఈనెల 6 తేదీన జరుగనున్న మదరాసు అసెంబ్లీ స్పీకరు పదవికి స్వతంత్రఅభ్యర్థిగ వుండదలచిన శ్రీ కె శివషణ్ముగం పిళ్ళైగారిని బలపరచాలని కృషికర్ లోక్ పార్టీ తీర్మానించింది

ఇవ్వాళ జరుగుతున్న రిపబ్లిక్ అధ్యక్షుని ఎన్నిక సందర్భంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను బలపర్చుటకు గూడా కృషికర్ పార్టీ నిర్ణయించింది

ఇవ్వాళ ఉదయం రాయపేటలోని కృషికర్ లోక్ పార్టీ కార్యాలయంలో శ్రీగోపులచ్చన్నగారి అధ్యక్షతన జరిగిన కృషికర్ లోక్ పార్టీ ఆంధ్రప్రాంత కార్యవర్గము పార్టీశాసన సభ్యుల సమిష్టి సమావేశమునకు సభ్యులు 18 ప్రత్యేకాహ్వానంపై 6 గురు హాజరయ్యారు కృషికర్ లోక్ పార్టీ నాయకుడు శ్రీరంగాగారు కూడా హాజరయ్యారు

హాజరైన వారిలో డిప్యూటీ లీడరు శ్రీపి తిమ్మారెడ్డి, కార్యదర్శులు యం మునిరెడ్డి శ్రీ వి. రమణ శ్రీవి. రామకృష్ణ బి సి. ఎస్ (రిటైర్డు), శ్రీవి. రాజగోపాలరావు నాయుడు యం. పి. చిల్లా సుబ్బారాయుడు కందర్వరావు పెళం, పి. పుండరికాక్షాచారి, కిల్లి అప్పలనాయుడు, కూని సెట్టి వెంకటనారాయణ, అని నీలాద్రి రావురెడ్డి జి. గంగయ్య నాయుడు, నుండెంకి వెంటన్నాయుడు, బి హనుమంతరావు ప్రభృతులున్నారు.

నేటినుండి వేళలో పైరెండు విషయాలతో పాటు సుత్తి నిషేధ విధానము, కంట్రోళుగూర్చి చర్చించినట్లు తెలుస్తున్నది. పొయుక్తిగా మరల సమావేశమైనప్పుడు తీర్మానములు చేయగలరని అనుకుంటున్నారు.

రిపబ్లికు అధ్యక్షుని ఎన్నిక సందర్భమున చేసిన తీర్మానంలో ఇల్లా వుంది "రాజేంద్ర బాబును మేము పార్వతీయ్య పదవానికు పాధాన్యపైన ఇక్కజాతీయ సంఘటన ప్రతిని ధిగా ఎంచుకుంటున్నాం. రాజన్ బాబును తిరు అధ్యర్థిగా పరిగణించి కాంగ్రెసు పొరపాటుచేసినా రాజన్‌బాబు ఏపార్టీకి చెందని అధ్యర్థిగ వుండుటకు అంగీకరించారు దేశంలోకల్లా ఈ పెద్ద ఉద్యోగమును మేము పార్టిని క్రయం గావించ దలచలేదు గనుక రాజేంద్ర బాబు అధ్యర్థిత్వమును బలపరచదలచాం."

స్పీకరు ఎన్నిక సందర్భమున కృషికర్ లోక్ పార్టీ తీర్మానం గావించింది.

గత అయిదు సంవత్సరాలు ఈ లోగా శ్రీ కె శివషణ్ముగంపిళ్ళై స్పీకరు పదవిని సమర్థతతో నిర్వహించి నిష్పక్షపాతంగా వ్యవహరించారని పేరుప్రతిష్ఠలుగణించి ఎన్నికల్లో స్వతంత్రులుగ నిలబడి గెలవ్వాంది మరల స్పీకరుపదవికి స్వతంత్రఅభ్యర్థిగ ఉండదలచినందున వారిని అభిమానించి బలపర్చుటకు మా పార్టీ నిశ్చయించింది అదీగాక సుప్రసిద్ధ హరిజనసాయకులైన పిరిని ఇతర పార్టులుగూడా అనుమోదించి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యేటట్లు చూడవలెనని విజ్ఞాపించుచున్నాము"

కృషికర్ లోక్ పార్టీ సభ్యులు మరల సాయంత్రం సమావేశమై సుదీర్ఘమైన ధనము, కంట్రోళ్లు గూర్చిన తీర్మానములను చర్చిస్తారని తెలుస్తున్నది.

ముస్లింలీగర్ల వైఖరి

రాజేన్‌బాబును బలపరచడానికి నిర్ణయం

మదరాసు, మే 1: మదరాసు ముస్లింలీగు శాసనసభా పార్టీవారు భారత అధ్యక్షుని ఎన్నికలలో శ్రీ బాబూ రాజేంద్రప్రసాద్‌గారి అభ్యర్థిత్వమును బలపరచుటకు నేడు ఏకగ్రీవంగా తీర్మానించారు.

అసెంబ్లీ స్పీకరు డిప్యూటీ స్పీకరు ఎన్నిక విషయమై పక్షులు అనుసరించవలసిన వైఖరిగూర్చి నిర్ణయము ఆదివారం మే 4 వ తేదీ సభకు బాయిదా వేయబడింది

తిరుళనాడు శ్రమజీవులపార్టీ

మదరాసు, ఏప్రిల్ 2: తమిళనాడు శ్రమజీవులపార్టీ శాసనసభ్యులు యీవాళ ఉదయం ఉడ్‌లాండ్సులో శ్రీ రామస్వామి పడయాచిగారి అధ్యక్షతన సమావేశమై అసెంబ్లీ స్పీకరు, డిప్యూటీ స్పీకరు పదవులకు యం. డి యన్. పార్టీ అభ్యర్థిని బలపరచటానికి నిశ్చయించారని తెలుస్తున్నది

కామరాజ్ పార్టీలోగల 6 గురు స్వతంత్ర సభ్యులైన శ్రీ కె శివషణ్ముగంగారిని బలపరచు నిశ్చయించియున్నారని శ్రీ మాణిక్యవేలు నాయకరుగారు తెలిపారు.

గఫార్ ఖాన్‌ను విడుదల చేయాలి

(1-వ పేజీ తరువాయి)

సరి అయినప్పుడు డా॥ ఖాన్ సాహెబు అతిని చెంత ఉండడానికి పాకిస్థాన్ ప్రభుత్వం అంగీకరించింది ఏప్రిల్ 24 తేదీన జరిగిన అపరేషను జయప్రదంగా జరిగింది. అపరేషను చేయడంలో వైద్యులు నైపుణ్యం చూపారు. ఆయన యెడల సాధ్యమైనంత భూతి, ఆదరాభిమానం ప్రదర్శించారు. ఈ కారణంచేత ఆయన మామూలు ఆరోగ్యం పొందుతున్నారు."

కొలంబో వైఖరిపై నెహ్రూ విమర్శ

(1-వ పేజీ తరువాయి)

కాని రద్దుచేయబడిన పార్లమెంటును సమావేశ పరచుట సాధ్యం కాదు. ఒకవేళ జాతుగల అధికారంచేత పార్లమెంటును సమావేశపరచినప్పటికీ, పార్లమెంటు అందుకు అంగీకరించినప్పటికీ, యీ మే నెల ఆఖరులోగా జరుగవలసియున్న ఎన్నికలకు క్రొత్త వోటర్ల జాబితాలను తయారు చేయడం సాధ్యంకాదు అని ప్రత్యుత్తర మిచ్చారు ఆజీజాన్ తొండమానుతున్నా ప్రధాన మంత్రితో 1½ గంటసేపు మాట్లాడిరి. వీరి సంభాషణ విషయమై ఒక ప్రభుత్వ ప్రకటన యిలా చేయబడినది. సింహళ భారతీయుల విషయము విశాలంగా చర్చింప బడుతున్న విషయము. కాని యింతవరకు పరిష్కారమార్గం కన్పించలేదు

"సిలోన్ టైమ్సు" అనే సింహళ పత్రిక యిలా ఒక వార్త ప్రకటించింది. విన్న మిరిగామాపద్ద సింహళ ప్రధాని చెప్పిన ఉపన్యాసములో యీ క్రింది రీతిగా అన్నాడు. సింహళ ప్రజలు నేడూరార్థము తీవ్రవాద ప్రతివాదాల పర్యవసానంగా నా తండ్రి ప్రధాన మంత్రిగాఉండి చేసిన కట్టుదిట్టములను నేను ఒక్క కలం పోటుతో ఇప్పుడు రద్దు చేయజాలను. హాల్ పల పంథికి అవలి వైపున ఉన్న యిండియాలో ఒక అడుగున్నూ, యీ వలి వైపున ఉన్న సింహళంలో ఒక అడుగున్నూ పెట్టి యిక్కడి కౌపురుషులైన భారతీయులను సింహళ వాసులుగా పరిగణించడానికి వీలులేదు.

సింహళ ప్రభుత్వ హోం శాఖా మంత్రి యిటీవల భారతీయ వాయకులను ముందలిస్తూ తిమ అభిప్రాయాలు ఇలా వెలడించారు. మేము ఎన్నికలు యిండియాలో ఒక అడుగున్నూ, ఎన్నికల జరగబోతున్నవి. యీ ఎన్నికల హడావుడిలో జి మోగ్రటిక్కు పక్షులవారికి కమ్యూనిస్టుపక్షం వారికి బోటాబోటీలవల్ల ఉద్రేకములు చెలరేగుతాయి ఇదేసమయంలో ఇటవలి భారతీయ కాంగ్రెసుపక్షము యీ సత్యాగ్రహాన్ని ప్రారంభించడంవల్ల సింహళ ప్రజలు మరింత ఉద్రేకభరితులై దౌర్జన్యములకు దిగవచ్చు అట్టి పరిస్థితిలో ఇటవలి భారతీయులకు ప్రమాదాలు సంభవించవచ్చు. ఇటవలి కాంగ్రెసుపక్ష వాయకుడైన అజీజాగారు కమ్యూనిస్టుపార్టి అభిమానిగా ఉన్నారు. ఇటవలి భారతీయ కాంగ్రెసుపక్షమువారు ముందుగా యిక్కడి భారతీయ ధనికవర్గాన్ని పడగొటవలెనని యత్నిస్తున్నారు అటు పిమ్మట సింహళీయులే ధనికవర్గాన్ని నిర్మూలించవలెనని సంకల్పించియున్నారు. కాని అజీజాగారి సంకల్పము వేరు వేరుదని గట్టిగా చెపుతున్నాను. ఈ సత్యాగ్రహం కుట్ర లేదని తిక్కన ఉద్యమం

సింహళంలోని రాజకీయపక్షములలో రెండవపక్షం నిర్వహించేటటువంటి ఇలంకసమ సమాజంపార్టీ - 2 లక్షల సింహళ భారతీయులకు వోటింగు హక్కు లేకుండా చేయడం చాలా అక్రమమని యీలంక సమసమాజపార్టీ మే 1 తేదీని జరిపిన మే దినోత్సవ సమావేశంలో తీర్మానం చేసింది. ఈ పార్టీ కార్యదర్శియైన లెస్లీగుణవర్ధనగారు అధ్యక్షతన నిర్వహించి తామే యీ తీర్మానం సభలో ప్రతిపాదించారు. సింహళ భారతీయ కాంగ్రెసు సత్యాగ్రహోద్యమం కమ్యూనిస్టులు ప్రేరేపించినదని మొదట నే మాట అవర్తియని పీటరుసేనానాయకుడు కొలంబోలో ప్రెసిడెంటు పార్కులో జరిగిన మే దిన సమావేశ సభలో ఉపన్యసిస్తూ అన్నారు యీ సత్యాగ్రహాలు దొడల పోలీసులు దౌర్జన్యాలు చేస్తున్నారు. ఆ విషయమై విచారణ చేయాలి.

సత్యాగ్రహులు ప్రధానమంత్రి యింటివద్ద ధర్నా చేయాలనుకొన్నారు. పార్లమెంటు భవనద్వారం వద్దను హోంశాఖామంత్రి కార్యాలయం వద్దను కూడా కొందరు సత్యాగ్రహులు తిష్ఠవేసి కూర్చున్నారు. నేడు 50 మంది సత్యాగ్రహులు సత్యాగ్రహం చేశారు. వారిని కొలంబోపోలీసులు పట్టుకొని మోటారు వానులో ఎక్కించి కొలంబోకు 20 మైళ్లదూరాన ఉన్న పాదుకా అనే ఊళ్ళో దింపివేశారు. రాజధానిగా అనే అతిన్ని ఒకటరిగా విడిచి పెట్టిన అతిడింతిలో పార్లమెంటు సభ్యుడు మరికొందరు సత్యాగ్రహులు అతినితో వచ్చిచేరిరి కూడా రవేలు అనే మరొక సత్యాగ్రహ వాయకుడు (మాజీ సింహళ పార్లమెంటుసభ్యుడు) 40 మంది సత్యాగ్రహులను వాయకత్వం వహించి హోంమంత్రికార్యాలయం వద్ద ఉదయం నుంచి సత్యాగ్రహం చేస్తున్నారు సుత్రాల మీద ఎక్కిన పోలీసులు నిన్న సత్యాగ్రహులను కొరడాలతో కొట్టారని వార్తయున్ను పోటాడ్ వానులో సత్యాగ్రహులను తీసుకొని పోతూ వారిని పోలీసులు కొట్టినారనే వార్తయున్ను అసత్యములని సింహళ ప్రభుత్వకార్యాలయోద్యోగి ఒకడు నేడు అన్నాడు.

జపాన్‌లో మే దినోత్సవం

విదేశీయులపై దౌర్జన్య చర్యలు

టోకియో, మే 1: ఈవేళ మే దినోత్సవ సందర్భాన జపాను రాజధానీ నగరమైన టోకియోలోను యింకా అనేక ఇతర పట్టణాలలోను పెద్దపెట్టున సంఘీభాలు చెలరేగాయి

"కారియా లోని పిక్య రాజ్య సైన్యాలకు మందుగుండు సప్లయి చేస్తున్న అన్ని ఫాక్టరీలమీద దాడి చేయవలసిందిని" కమ్యూనిస్టు వాయకులు తిమ అనుయాయులకు దగ్గర్యంగా ఉత్తర్వులు జారీచేశారని, ఆ ఉత్తర్వుల ప్రకారంకొన్ని పోలీసులకు పట్టుపడ్డాయనీ, అమెరికన్ రేడియో ఈవేళ ప్రకటించింది అమెరికన్ సైనికులు సున్నీలు విరిగిన తుపాకులతోను మరి తుపాకులతోను టోకియోలోని అమెరికన్ పౌరుల గృహాలను కాపలాకాస్తున్నారు. 25 వేలమంది జపాను పోలీసులు అల్లర్లు తిరిగి ప్రజ్వలించకుండా కీలక ప్రదేశాలలో గస్తీ తిరుగుతున్నారు. సంక్షోభకారులు జపరల్ మాధ్యూరిడ్జ్వే కార్యాలయం మీద, రాజప్రాసాదంమీద దాడిచేసి యధేచ్ఛగా విధ్వంస చర్యలు పాల్గొనారు అనేకమంది అమెరికన్ సైనికులను రాజప్రాసాదం చుట్టూ వున్న కందకాల్లోకి విసిరివేశారు.

నేటికంటిన విదేయుల్లారా, కాళ్లుచేతులు కట్టబడి, చిత్రహింసలకు చేరారు. విదేశీయుల కార్లనేకం ధ్వంసమైపోయాయి

టోకియో వీధులన్నీ కాపు వాయువులతోను రాళ్లతోను పగిలిపోయిన సీసాలతోను నిండి శత్రు సైన్యాల ముట్టడి క్రిందవున్న నగరంలా కనిపిస్తాంది.

కామన్వెల్తు దేశాల సైనికులు బారకాసులనుబిడిచి రైటర్ వెళ్ళకూడదని సైనికాధికారులు శాసించారు. నగరంలో విదేశీయుల ఇండ్ల కాపాడడానికి సుమారు ఒక వెయ్యిమంది అమెరికన్ సైనికులు నియోగించబడ్డారు

ఈవేళ జరిగిన విధ్వంస చర్యలను జపాను ప్రజాపాలనాన్యం యొక్క సమస్తత్వానికి నిదర్శనంగా తీసుకోకూడదని స్వదేశ సంప్రదాయాలను తోసి విజాతీయమైన పరిపాలనా పద్ధతులను దిగుమతి చేసుకోవాలని చూస్తున్న కొంతమంది దుండగుల చర్యలుగా పేర్కొనవలసి వుంటుంది అని జపాను విదేశాంగ మంత్రి ఒకాజీ ఈవేళ సమయం చేశాడు; ఈ అలరులలో పట్టుపడిన విదేశీయులందరికీ ముఖ్యంగా అమెరికన్లకు జపాను ప్రభుత్వం తిండిపెట్టాలని తుమాపణ చెప్పాడు. ఈవేళ సంక్షోభాలు ప్రారంభం అవడానికి ముందు 8 లక్షలమంది విద్యార్థులు కార్మికులు బహిరంగ సమావేశం జరిపి "అమెరికా జపానును తిన బాధ్యంలో వుంచుకొని అవమాన పరుస్తున్నదనీ, యోషిడా ప్రభుత్వం ప్రజలకు ఎన్ని విధాల ద్రోహం చెయ్యాలో అన్ని విధాలా ద్రోహం చేస్తున్నదనీ తీర్మానించారు

నేటి అల్లరులలో 218 మంది పోలీసులు 270 మంది పక్షోభకారులు గాయపడ్డారు. దాదాపు మరో 100 మంది విదేశీయులుగూడా తుడిగాయపడ్డారు. ఇద్దరు పక్షోభకారులు మరణించారు. 200 మందికి పైగా జనం అరెస్టు చేయబడ్డారు.

ప్రపంచం అంతటా మే దినోత్సవాలు

లండన్, మే 1: ఈవేళ మే దినోత్సవ సందర్భాన కమ్యూనిస్టు ప్రదర్శనకారులు బెర్లిన్‌లో నిషేధించిన ప్రాంతంలోకి ప్రవేశించి పంక్షోభాలు ప్రారంభించగా, 800 మంది పశ్చిమ జర్మన్ పోలీసులు వారిపై నీటిగొట్టాలు బాయచేసి లాఠీలు ప్రయోగించి వెనక్కు తరిమివేశారు. సంక్షోభకులలో 86 మంది అరెస్టు చేయబడ్డారు మే దినోత్సవ సందర్భాన ఏథెన్సులోను మెల్బోర్నులోను కూడా అల్లరులు జరిగాయి. మాస్కోలో రెడ్ స్క్వేర్‌లో రష్యన్ సైన్యాల కవాతు చేశాయి; హైలిన్, మాలెంకోవ్ ప్రభృతులు ఉత్సవానికి హాజరైనారు.

అమెరికాలోను కూర్చు పశ్చిమ దేశాలలోను ఉత్సవాలు ప్రశాంతంగా జరిగిపోయాయి.

రాష్ట్ర అసెంబ్లీ నూతన భవనాల ప్రవేశోత్సవం



మదరాసు, మే 2: మదరాసు గవర్నరు శ్రీ శ్రీప్రకాశగారు ఇవ్వాళ సాయంత్రం మౌంటు రోడ్ ప్రభుత్వ ఎస్టేటు అవరణలో క్రొత్తగ కట్టిన అసెంబ్లీ భవనమును ప్రారంభోత్సవం చేశారు

ప్రారంభోత్సవమునకు ప్రభుత్వ మంత్రులు, న్యాయమూర్తులు శాసన సభ్యులు హాజరయ్యారు.

ఈ నూతన భవన నిర్మాణం నిమిత్తం పదేలక్షల 46 వేలు ఖర్చు అయింది భవనం నిర్మాణమునకు 5 8 లక్షలు, విద్యుత్ కాపిటరీ ఏర్పాటుకు 1 66, కిబ్బనిస్తరణ ఏర్పాట నిమిత్తం 1 10 లక్షలు, ఫర్నిచర్ క్రింద రు 2 40 లక్షలు వ్యయమైంది.

చీఫ్ ఇంజనీరు ప్రసంగం

ఈభవనముల ప్రారంభోత్సవసందర్భమున ప్రభుత్వ చీఫ్ ఇంజనీరు ఇల్లా చెప్పాడు:- "నూతన రాజ్యాంగం క్రింద మదరాసు రాష్ట్ర అసెంబ్లీలో 375 మంది సభ్యులున్నారు పోర్టు సెయింటు జార్జికోటలోని ప్రస్తుతపు అసెంబ్లీహాలు 278 మందికి మాత్రమే అవకాశంగల్గి అభివృద్ధి చేయుటకు వీలులేదుగన ప్రభుత్వంమౌంటురోడ్ ప్రభుత్వ ఎస్టేటు అవరణలో నూతన ముగ భవనము కట్టవలని నిశ్చయించారు. సౌకర్యాలకు లోపం లేకుండా తక్కువ ఖర్చుతో నిర్మించాలని ఉద్దేశించారు

భవన సింహద్వారం ఎస్టేటులోపల ఉత్తర దిశగావుంది పరస్పరి ప్రేక్షకుల గ్యాలరీ చేరేందుకు జాలాజా రోడ్ వైపు ఒక ద్వారంవుంది. ప్రధాన సైన అసెంబ్లీ హాలు, లాబీ 118' × 102' అడుగులు చతురస్రంగా వుంది. హాల్లో మామూలుగ 875 మంది కూర్చొనవచ్చును. అవసరమైతే 450 మంది కూర్చొనుటకు ఏర్పాటు చేయుటకు వీలుంది హాలుకు ఉత్తర కొసన ఎత్తుగ స్పీకరు సీటు అమర్చారు. దానికి ఇరు ప్రక్కల సెక్రటరీలకు, పత్రికా ప్రతినిధులకు స్థానములు ఏర్పాటు చేయబడింది. మిగిలిన మూడువైపుల పక్షుల నిమిత్తం విశాలమైన వరండాలు వదలబడ్డాయి.

ఉత్తరవైపునుండి ప్రవేశిస్తూవుంటే కుడివైపున మెట్లగది ఎడమవైపున కాసన సభల కార్యదర్శి గదివున్నది కొంచెం ముందుకుపోతే 47' × 16' కొలతల్లగల రెండు హాళ్లు వున్నాయి. తూర్పు వైపు హాలును స్పీకరువారి పర్సనల్ అసిస్టెంటుకు కేటాయించారు పడమర వైపు హాల్లో అసెంబ్లీ కార్యాలయమునకు ఏర్పాటు చేశారు. ఇంకొంచెం ముందుకుపోగానే వున్న రెండు హాల్సులో ఒకటి అసిస్టెంటు కార్యదర్శులనిమిత్తం ఉద్దేశించబడింది. రెండవహాలును రెండు విభాగాలుచేసి ఒకభాగం డిప్యూటీ స్పీకరు ఉపయోగమునకు రెండవభాగం పక్షుల నిమిత్తం కేటాయించబడింది.

మేడమీద గవర్నరు కూర్చునేందుకు గది, మంత్రులకోసం ఒకహాలు అయిదు విభాగములుగ చేసిన పార్టీ కాయకుల నిమిత్తం ఒకహాలు, ముఖ్యమంత్రికి ఒకహాలు, ప్రభుత్వ కార్యదర్శుల నిమిత్తం ఉమ్మడిగ ఒకహాలు, గవర్నరుగారి కిబ్బందికొరకుచాల్సినన్ని వున్నాయి అసెంబ్లీహాలులో బాలికలకు పైన ప్రేక్షకుల నిమిత్తం చుట్టూ గ్యాలరీ ఏర్పాటు చేయబడింది. గ్యాలరీలో 84 మంది గౌరవ ప్రేక్షకులు 210 మంది సామాన్య ప్రేక్షకులు కూర్చొనుటకు కుర్చీలు ఏర్పాటు చేశారు. గవర్నరు స్పీకరు మంత్రుల గదులకు కొందర్యానికి తోడుగలేని పరికరాలతో అమర్చారు. భవనములకు కొద్దిదూరాన పెద్ద గొట్టాల నుండి నీటిని శీతల గాలనుల పద్ధతిలో నిల్వచేసి అక్కడ నుండి మిద్దెమీద ఏర్పాటు చేసిన ఉక్కు తొట్లకు తోడుతారు. తొట్లకు కేవల గాలనులకు మించి నీరు అవసరం కాదని అందరూ తేలారు.

నూతన అసెంబ్లి భవనంలో 128 మైక్రఫోనులు, 248 కబ్బు విస్తరణ యంత్రాలు ఏర్పాటు జేశారు. పక్షుడు తిమ స్థానంలో నుండి స్విచ్ నొక్కి మైక్ ద్వారా మాటాడవచ్చును ఒక పక్షుడు మైకు ద్వారా మాట్లాడేటప్పుడు. ఇంకొకరు మైకు ద్వారా మాటాడుటకు వీలు లేదు అయితే స్పీకరు మాత్రం మెయిన్ స్విచ్‌ని నొక్కి ఉపన్యాసమును కంట్రోలు చేయవచ్చును

ఈ నూతన భవన నిర్మాణ అవధి అవరణలోవున్న ప్రస్తుతపు అతిథుల విడిది గృహముమీదా పక్షుల విశ్రాంతి స్థలంగా మారుతాయి. ఇతర భవనములను శాసనసభ కార్యాలయము ఫలహారశాలలుగ మారుతాయి.

ప్రస్తుతం గవర్నమెంట్ హౌస్‌లో పెద్ద భవనమును శాసనపక్షుల హాస్టలుగ ఉపయోగిస్తున్నారు. అందులో 85 నుండికి మాత్రమే అవకాశం వుంది మరో 94 సరిపుచుండేందుకు వీలుగ క్రొత్త హాస్టలు నిర్మాణమునకు రు 6 లక్షల 22 వేలు ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసింది అక్కడ నిర్మాణం జరుగుతోంది అది 1952 జూలైకు పూర్తి కావచ్చు. క్రొత్తభవనముల నిర్మాణం కంట్రాక్టు సత్యనారాయణ బ్రదర్సు నిర్వహించారు. తొందరగ, శ్రద్ధతోగూడా పని నిర్వహించారు నిర్వాహం అండ్ కంపెనీ, కాశీ బ్రదర్సు విద్యుత్ ఏర్పాట్లు చేశారు. శ్రీ జంబులింగం వాయర్ భవన శిల్పమును తయారు చేశారు

క్రొత్త అసెంబ్లీ భవనములకు ప్రారంభోత్సవం జరిపించవలసినదని గవర్నరు గారిని అర్థిస్తూ వున్నాను, అన్నారు.

శాసనసభల కాంగ్రెస్ పార్టీ సమావేశం

మదరాసు, మే 2 మదరా

క్రీడా రంగం

ఇండియా క్రికెటుజట్టు మొదటి ఆట డ్రా

లండన్, మే 1: ఇండియన్ జింఖానాజట్టుకు, ఇండియా క్రికెట్ జట్టుకు విన్నటినుంచి జరుగుతున్న ఆట ఈరోజున డ్రా అయినది వర్షం కురిసిన కారణంచేత, ఈరోజున 160 నిమిషాలు మాత్రమే ఆట జరిగినది జింఖానాజట్టు ఈరోజున ఆటముగిసేసమయానికి 7 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేశారు ఛాడ్బర్న్ 1 వికెట్, రామ్చంద్ 1,గులాం అహ్మద్ 2, సిందే 3 తీసుకున్నారు జింఖానా జట్టులో నింబాల్కర్ 80 పరుగులు, ఇండియాన్ అహ్మద్ 26 పరుగులు చేశారు ఇండియాజట్టు విన్న 455 పరుగులకు అవుటు అయ్యారు

ఇండియన్ జింఖానా క్రికెటర్ గురువారంనాడు ఇండియా క్రికెట్ జట్టుకు విందుచేశారు హోన్స్లో మేయరు అధ్యక్షతన సమావేశం జరిగింది, పాకిస్థాన్, నేపాల్, సింహళ ప్రభుత్వాల ప్రతినిధులు, ఎం సి సి ప్రతినిధులు ఈవిందుకు హాజరైనారు

బోర్న్మౌత్ పైర్లో ఇండియా క్రికెట్ జట్టు ఆట మే 8 వ తేదీని ప్రారంభమౌతుంది

బెయిటన్ కప్ హాకీ

కలకత్తా, మే 1: బెయిటన్ కప్ హాకీ టూర్నమెంటులో ఈరోజున మోహన్ బగాన్, తాతా స్పోర్ట్సు క్లబ్బుకు రెండవ పర్యాయం జరిగిన స్వార్థర్ ఫైనల్ ఆట డ్రా అయినది ఏ పక్షం వారు గోలుచేయలేదు ఈ రెండు టీమ్సుకు మే 8 వ తిరిగి ఆట జరుగుతుంది.

సిడ్నెట్ ఫుట్ బాల్ టూర్నమెంటు

బెంగుళూరు, మే 1: ఇన్విటేషన్ సిడ్నెట్ ఫుట్ బాల్ టూర్నమెంటులో ఈరోజున పోలీసుజట్టు (2 1) పల్లిపాన్ పోలీసును ఓడించి సెమిఫైనల్లో ప్రవేశించారు

సదర్న్ ఫుట్ బాల్ టూర్నమెంటు

బొంబాయి, మే 1: సదర్న్ ఫుట్ బాల్ టూర్నమెంటులో ఈరోజున అస్పిహాన్ వి మెంట్ పోర్ట్సు క్లబ్బు, గోవన్స్ స్పోర్టింగ్ క్లబ్బు జరిగిన ఆట డ్రా అయినది, ఏపక్షం వారు గోలుచేయలేదు.

రేడియో

మే-4 ఆదివారం-

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (వి) వరి 7-30 మద్రాసు (ఎ) వరి 8 ఆంగ్లమున వా॥

మ॥ 1 ఆంగ్లమున వా॥ 1 30 మద్రాసు (ఎ) వరి 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 బొమ్మరిల్లు

సా॥ 5 30 ఆర్ ఎ ప్రసాదన్ వీణ 5-50 ఎమ్. ఎల్ ఎ యస్ మహాలక్ష్మి గాత్రం 6 10 పాపిక ప్రకటనలు వాతావరణం 6 30 గీతమంజరి (వి) 6-30 గ్రామఫోను కార్యక్రమం పెళ్లిచేసిచూడు గీతికాకత 7 తెలుగున వా॥ 7-15 గ్రామఫోను కార్యక్రమం పెళ్లిచేసిచూడు (రెండో భాగం) 7 30 ఎ యజనారాయణశాస్త్రి వయొలిన్ 7-45 సాహిత్యమ ప్రకటన ప్రకటనా పటము (వసంగం) 8 రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ గాత్రం 9 ఆంగ్లమున వా॥ 9 15 చిత్రవాణి (వి)-

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వా॥ 7-30 ఉదయగానము (వి) 8 ఆంగ్లమున వా॥

మ॥ 1 కె ఆర్ లక్ష్మి (గాత్రం) 1-30 గీతమంజరి (వి) 1-40 హిందీలో వా॥ 1-50 గీతమాలిక (వి) 2 తమిళమున వా॥ 2 10 గానమంజరి (వి) 2 30 గీతగానధ్వని వి ఆర్ బాలసుబ్రహ్మణ్యం 4 జనపదగానం (కన్నడం) 4 30 పాశ్చాత్య సంగీతం (వి)

సా॥ 5 వి వైద్యనాథన్ (గాత్రం) 6 ఆంగ్లమున వా॥ 6-10 సినిమా ప్రకటనల వాతావరణం వాణిజ్య వా॥ (ఆంగ్లం) 6 15 అంజేలా టాలిరామన్ 6 45 మనక్కాల్ ఎస్ బలసుబ్రహ్మణ్యం 7-15 తమిళమున వా॥ 7 30 గీతమాలిక (వి) 7-45 మద్రాసు (వి) వరి 9 ఆంగ్లమున వా॥ 9 15 కిషోర్ సుబ్రహ్మణ్యమ్ (గాత్రం) 9-45 పాశ్చాత్య సంగీతం

మద్రాసు (వి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (వి) 7-30 పిల్లల కార్యక్రమం (తమిళం) 8 మద్రాసు (ఎ) వరి

మ॥ 1 మద్రాసు (ఎ) వరి 1 30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (వి) 1 50 తెలుగున వా॥ 2 వేణువు వీణ విద్వాంసుడు 2-15 ఆలపించిన గీతికాకత 2 మద్రాసు (ఎ) వరి 4 గీతమాలిక (వి) 4 30 మద్రాసు (ఎ) వరి

సా॥ 5 30 మద్రాసు (ఎ) వరి 6 15 పాయం సంగీతం (వి) 6-30 గ్రామఫోను కార్యక్రమం పెళ్లిచేసిచూడు గీతికాకత 7 తెలుగున వా॥ 7-15 గ్రామఫోను కార్యక్రమం పెళ్లిచేసిచూడు (రెండవ భాగం) 7-30 మద్రాసు (ఎ) వరి 7-45 కె వి ఆదిత (గాత్రం) 8-15 జి శ్రీనివాస్ ఎస్. కోటేశ్వర్లు వయొలిన్ యుగళ 8 మద్రాసు (ఎ) వరి 9-45 గ్రామఫోను కోరిన పాటలు.

హైదరాబాదు

ఉ॥ 7 తెలుగున వా॥ 7 15 యం కృష్ణమూర్తి 8 ఆంగ్లమున వా॥ 8 15 సుబందారావర్ 8-50 మజరే మస్తాన్ పాటలు 9 ఉర్దూలో వా॥ 9-15 బాలవినోదం 9 45 శ్రీ సంసార్

మ॥ 12 30 విశ్వవరే 12-50 మహాశ్వాస్త్రిమన వా॥ 1 పిల్లల కార్యక్రమం 1-30 ఆంగ్లమున వా॥ 1 40 గీతమంజరి (వి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 మహాశ్వాస్త్రిమన కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 పాపిక ప్రకటనలు 6-15 మజరే మస్తాన్ పాటలు 6-30 శ్యామరావ్ అంబప్రసాద్ 6 45 గ్రామఫోను వినమాల పాటలు (వి) 7 తెలుగున వా॥ 7-15 గ్రామఫోను 7 45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ వేణి కథనము (ప్రకటన) 8 30 ఫకీర్ మహంతరావర్ 8-40 సమయోచితాగీతం అంబప్ప 9 హిందీలో 9-15 ఆంగ్లమున వా॥ 9 30 టి. టి. మద్రాస్ బ్యాండ్.

క్షామ బాధితులకు ప్రభుత్వ సహాయం

సరిగా అందడంలేదని నాగిరెడ్డిగారి విమర్శ

మద్రాసు, మే 2 ప్రభుత్వంక్షామ బాధితులకు చేసే సహాయం సరిగ్గా అందటంలేదనీ, సవ్యంగా అందేట్లు చూడాలని మద్రాసు అసెంబ్లీశాస్త్యూలిస్టుపార్టీ నాయకులు శ్రీ కె ఎల్ నాగిరెడ్డిగారు తెలుపుతున్నారు

శ్రీ నాగిరెడ్డిగారు ఇల్లా తెలియచేస్తున్నారు: క్షామ నివారణ గూర్చి ప్రభుత్వం ఏ విధంగా సహాయం చేస్తున్నదీ ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మాకాను లక్షమంది పనికి వస్తున్నారనీ రెండులక్షలమందికి గంజి పోయిస్తున్నామనీ వారు చెప్పారు కడప, చిత్తూరు, అనంతపురంజిల్లాలు పూర్తిగానూ, కర్నూలు, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో కొన్నిభాగాల్లోనూ అనగా ఆంధ్రదేశంలో దాదాపు సగం ప్రాంతంలో కరువు ఏర్పడి ఉన్నది 50 లక్షల మందిదాకా జనం కరువువల్ల బాధపడు తున్నారు. ఇందులో లక్షమందికి పని కల్పించడమంటే సమస్యను ఎంతవరకు పరిష్కరిస్తున్నారో మనకు అర్థంకాగలదు కంట్రాక్టరు డబ్బు సరిగా పనివారికి ముట్టనివ్వకుండా ప్రభుత్వం అడ్డుబడ్డు పూర్తిగా ముట్టేటట్టు చూడటం ప్రధాన కర్తవ్యం

"ప్రభుత్వ అధ్వర్యాన క్షామ నివారణ కార్యాం జరగాలి ప్రభుత్వం ఇచ్చే గంజి పుష్టికరంగానూ ఆరోగ్యకరంగానూ లేదు. పగం కడుపైనా దానివల్ల విందదు. అందువల్ల ఈ ప్రాంతాలను కరువుప్రాంతాలుగా ప్రకటించాలి అప్పుడు ప్రజలకు పోషణబాధ్యతను పని చూపించే బాధ్యత వారు వహించవలసి ఉంటుంది తర్వాతి పశువులకు పశ్చాత్తాపకర్రగడ్డులిపెట్టాలి ముడకశిర, ధర్మవరం, తాడిపత్రి తాలూకాల్లో పశువులు హీనగతిలో ఉన్నవి. కొలుదార్లకు, వ్యవసాయ కూలీలకు ఆహారధాన్యాలు పశువులకు గడ్డిని కొంతధర పోరర్యంకలుగచేసి అందచెయ్యాలి జీవితభృతి ఋణాలు సవ్యంగా ముట్టేందుకు తహసీల్దార్లు తిరిగి పనిచెయ్యడానికి ఒక్కొక్క తహసీల్దారుకు తోడు పారకర్యం కలుగచెయ్యాలి కరణాలకు అదనపు పనికి కొంతడబ్బు ప్రభుత్వం ఇవ్వాలి పాణాలు ప్రజలకు ఉండేట్లు చూడాలి ప్రభుత్వంవేసే ధనసాయం ఉదారంగాను ప్రజలకష్టాలు తీరేట్లుగాకూడా ఉండాలి అప్పుడే అది సార్థకం అవుతుంది."

క్షామప్రాంతాలకు మరొక వైద్య దళం

మద్రాసు, మే 1: మద్రాసుపంపిన (అఖిల భారత మెడికల్ అసోసియేషన్ కు అనుబంధించింది) జాతరాయలసీమ క్షామప్రాంతాల్లో సేవ చేయటంకొరకు పంపుతున్న వైద్య సహాయం రెండవజట్టు ఇవ్వాళ ఉదయం చిత్తూరుకు బయలుదేరి వెళ్ళింది

ఈ రెండవజట్టులోని డాక్టర్ నేతి నారాయణమూర్తి, శ్రీ కృష్ణమూర్తి శ్రీఎస్ పూర్ణయ్య, శ్రీఎస్ యం వజీరుద్దీన్, శ్రీటి ఎస్ సుబ్రహ్మణ్యం గార్లకు అఖిలభారత మెడికల్ అసోసియేషన్ పిడ్కోలు ఇచ్చింది శ్రీ యార్లగడ్డ వెంకట్నన్నచౌదరిగారు ఒక లేఖను కూడా, ఈవైద్యసహాయ దళము వారి అధీనములో వుంచారు మద్రాసు క్షామప్రాంత వైద్య సహాయ కమిటీ అధ్యక్షులైన శ్రీవి జాగయ్యగారు నిధి వసూలు చేసి ఇస్తామని జాగ్రత్త చేశారు

కృష్ణా పెన్నారు ప్రాజెక్టువల్ల రాయల సీమకు ముప్పు

ప్లానింగ్ కమిషన్‌కు సూర్యనారాయణగారి విజ్ఞప్తి

మద్రాసు, మే 3: రాయలసీమకు ఇప్పుడు కృష్ణా పెన్నారు ప్రాజెక్టు స్కీము ఉన్నటులు వని జరిగితే కలిగే ప్రయోజనంకన్న నష్టమే హెచ్చనీ, దాన్ని సవరించి రాయలసీమకు సరిగ్గా న్యాయం జరిగేట్టు చూడాలనీ ఆర్ సూర్యనారాయణరావుగారు ప్లానింగు కమిషనువారి కొక విజ్ఞప్తిని పంపించారు. కృష్ణా పెన్నారు ప్రాజెక్టు కాల్వలనుంచి తూర్పు, పడమర కాల్వలకు కొద్దిగానే నీళ్లు వదిలే ఏర్పాటు చేయబడినదనీ, అందువల్ల స్వల్పంగానే ఆయకట్టు హాట్క్రింద ఉంటుందనీ, అది ఎక్కువ చెయ్యాలనీ వారు కోరారు గండికోట ప్రాజెక్టు విస్తృతం చెయ్యాలన్నారు ఇప్పటి ప్రాజెక్టు స్కీమువల్ల 119 గ్రామాలు నీద్దకటం తాలూకాలో 88 గ్రామాలు కర్నూలు జిల్లాలోను, అనేక పూరవంతోటలు, తోటలు, భూములు మునిగిపోగలవనీ, ప్రజలకు కలిగే నష్టంకన్న, పాలనగెల్లుమించి ప్రయోజనం కల్గితేతప్ప గాని ఏప్రాజెక్టుగాని ఉపయోగం లేదనీ అందులో తెలిపారు రాయలసీమ అవసరాలు తీరాక మద్రాసుకుగాని మరెక్కడకుగాని నీరు తీసుకుపోవడానికి రాయలసీమవారికి అక్షేపణలేదన్నారు

అగ్నిప్రమాదంలో 8 గురి మరణం

లక్నో, మే 1: రాయ్ బేరలీ జిల్లాలో ఒక గ్రామంలో అగ్నిప్రమాదంలో 6 గురు పసిపిల్లలు తగులబడి మరణించారని ప్రభుత్వంవారికి వార్త తెలిసింది.

తిరుత్తని తాలూకాలో కలరా ఉధృతం

వ్యాధిసోకిన 80 మందిలో 25 మంది మృతి

తిరుత్తని, ఏప్రిల్ 29: తిరుత్తని తాలూకాలోయించుమించుఅన్ని ప్రాంతాలలోనూ కలరా ఉన్నట్లు తెలుస్తున్నది ముఖ్యంగా పసూరరాజాపేట వేణుగోపాల కృష్ణపురం, పెరుంబరం సేళపూడి, సారకాయలపేట, ఇలుపూరు, ముద్దుకుప్పము, తిరువలరాజాపేట, కోవసముద్రం, కొళత్తూరు, పలిపట్టు గ్రామాదులలో కలరావ్యాధి ఉధృతంగా వుంది ఇంతవరకు ఈ గ్రామాదులలో ఈ వ్యాధివలన ఇరువదియైదునుగురు మరణించినట్లు, ఏబదిమందికిపైగా వ్యాధిసోకి బాధపడుతూ వున్నట్లు తెలియవచ్చింది తిరుత్తని తాలూకా హెల్తు ఇన్ స్పెక్టరు శ్రీ ఎ కోటిశ్వరరావుగారు ప్రత్యేక ఆరోగ్య శాఖావారితో వ్యాధి నివారణకు తీవ్రముగా కృషి చేస్తూవున్నారు ఇంతవరకు యీ గ్రామాగుల లో వాదాపుగ ఏడువేలమందికి కలరా ఇంజక్షన్లు చేయబడినవి హెల్తు ఇన్ స్పెక్టరు కోటిశ్వరరావుగారిని మా విలేఖరి కలుసుకొని వివరింపగా తాలూకా అంతటా కలవుతో తిండికి లేక బక్కచిక్కిన ప్రజలే కలరా వ్యాధికి గురియై మరణమునకు పాలగుచున్నట్లు చెప్పారు ఆరోగ్యశాఖవారు కలరా సోకిన వీద ప్రజలయిండ్లకు జొన్నలు - బియ్యము పంచి పెట్టుచున్నారు. ఈ పరిస్థితులలో జొన్నల పంపకము విలిపి బియ్యము కే పాధ్యమైనంతవరకు పంచి పెట్టుట ఆరోగ్య మాత్రముల ప్రకారం పాటుపడునని ప్రజాసామాన్యం అభిప్రాయపడుతూ వుంది. (స్వ వి)

తిమ్మాపురంలో అగ్ని ప్రమాదం

ధర్మవరము, ఏప్రిల్ 30: ఇదటికి 9 మైళ్ల దూరమునవున్న వెంకటతిమ్మాపురమున మొన్న రాత్రి 16 హరిజనుల పూరిగుడిసెలు కాలిపోయినవి. జాపాపు 4 సేల వజము వస్త్రము కలిగినవి తెలుసినది 3 మేకలుకొన్నిగోళ్లును కాలిపోయినట్లు తెలిసినది ఇది కుగ్రామము వారలు లేనందున గ్రామములోని వారులలో నీరులేదు గుడిసె లంటుకొన్నప్పుడు పరిసరముల చెరువువారు నిర్విణ్ణులై యేమి చేయుటకు తోచక యుండగా అదటనుకాం చేసియున్న తకావి రెవెన్యూ ఇన్ స్పెక్టరు కె వరసింహమూర్తిగారు నుండుచున్న గుడిసెలలోనికి జొరబడి పశువుల మేడకట్టు (కారను కొడికైచినట్లు తక్షణతో నిరుయుకూడ ధైర్యసాహసించి పనిచేసినట్లు తెలియవచ్చినది. ఊరికి మారుమూలనున్న కాబట్టి లోనుండి నీరు కడికలే (ఏతము) తోలించి దానిక్రింద పశువులనదిలో యందుండి నీరు కడికలతో ముంచి తెచ్చి ఇనుకపోసి కష్టముపై కొంతభాగము చల్లార్చారు తీవ్రకరువు కాలంలో కొద్దిగా నిల్వచేసుకొన్న ధాన్యం అగ్ని పాలైపోయింది నిరాశ్రయులు ఆకలిచే అలమటిస్తున్నారు నిన్న ధర్మవరము తహసీల్దారు ఇ వెంకటేశము గారు స్థితిగతులను విచారించారు. ఈ తాలూకా చిన్న పల్లె గ్రామమునకూడ కరువు కారణమున చాలమంది తిండిలేక బాధపడుచున్నారనియు ప్రభుత్వమువారు వెంట నే వారి కిండి గింజలకై ద్రవ్యమునైన ధారాళముగా తకావి యాచకము గా కావలెననియు స్థానిక జనసేవా సంఘమువారు కోరుచున్నారు.

సుందరాడగ్రామంలో అగ్ని ప్రమాదంవల్ల 20 వేల రూ॥ ల ఆస్తినష్టం

బొబ్బిలితాలూకా సుందరాడ గ్రామంలో గత 24 వ తేదీ సుధ్యాన్నము అగ్నిప్రమాదమువల్ల 25ఇండ్లు కాలిపోయి వి అందులో 15ఇండ్లెఇండ్లు 10 పూరిఇండ్లు అహారధాన్యం 20 గరిశెలు అపరుపు దినుసులు 1 గరిశె,ఉల్లి మిర్చి 3 గరిశెలు ధనియాలు 4 బస్తాలు గోనుసార రు 10,000 లు కిమ్మతుగలదని మొత్తము రు 20000 లు ఆస్తి అగ్నిహోత్రుని ఆహుతి అయినవి. గ్రామరక్షక సంఘమువారు సుంటలతో పోరాడి కాలుచున్న కొత్తయిండ్లపైకప్పులు ఊడదీసి రక్షించారు ఈ కృషిలో శ్రీ పెద్దూరు రంగారావుగారు, శ్రీ సూర్యనారాయణ గారు శ్రీ రుత్తల చిన్నవెంకటనాయుడుగారు శ్రీ బనితి పైడియ్యగారు (హరిజన) వి గోపాలుగారు వగైరాలకు కాలు చేతులు కాలి పొక్కులు పొక్కువని ప్రమాదములు లేవు ఈ ప్రమాద వస్తువుల 25 కుటుంబముల వారు నిరాశ్రయులైనారు

శ్రీ యన్. శంకరరెడ్డిగారు

మద్రాసు, మే 1: స్థానికపాలన సుంత్రి శ్రీ యన్. శంకరరెడ్డిగారు 4వ తేదీన పాలీ ఘాడ్ మునిసిపాలిటీ సూతిక శాలాశ్రయ భవనముల ప్రారంభోత్సవం జరుగుటకుగాను ఈ నెల 8వ తేదీరాత్రి ఓల్వాకోట బయలాశ్రమం సుంత్రిగారు మరల రేపు తేదీకి మద్రాసు వస్తారు

ప్రజా ప్రతినిధి సభకు ఎన్నిక

అరుపుకోటై నియోజక వర్గంనుంచి ప్రజాప్రతినిధిసభకు ఎన్నుకోబడిన శ్రీయం ముత్తురామలింగ దేవర్ తన పదవ్యత్యాగానికి రాజీనామా ఇచ్చినందువలన, అభ్యర్థి స్థానానికి అరుపుకోటై నియోజకవర్గం మరొక వ్యక్తిని ఎన్నుకోవలసిందిగా ఎలెక్షను కమిషన్ అడగించింది.

నగరంలో నీటి సప్లయి సమస్య

జరూరుగా జరుగుతున్న పనులు మేయరు ప్రభృతుల తనిఖీ

మద్రాసు, మే 1 మద్రాసు నీటి సప్లయి అభివృద్ధి చేసే నిమిత్తం జరుగుచున్న జరూరు పనులను యీ వారమే మేయరు నీ హెచ్ నిబగ్ తుల్లా కార్పొరేషను పభ్యులు, కమిషనరు మున్నగువారు రెడ్ హిల్సు ప్రాంతము న బిర్ల తనిఖీ చేశారు

రెడ్ హిల్సు నుండి మద్రాసు పట్టణానికి తీసికొనిపోవు ప్రాంతాలను చోళవరం తటాకంలో రెడ్ హిల్సు ప్రదేశంలోను భావులు త్రవ్వకం కొర్రరి యార్ నదిలో బుల్ డోజర్ పాగిస్తున్నపని మొదలగు పనులను వీరు చూచారు కౌంటాయిట్ పొడుగునా త్రవ్వెంచి యున్న 80 బావులలో 24 బావులు తయారై వాటిలో 8 బావులనుండి నీరు పంపు చేస్తున్నారు పంపులు విద్యుచ్ఛక్తి మూలమున పడుపుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి అత్యావసర స్కీమునకు సంబంధించిన పనులు యీ నెల మధ్యలోగా పూర్తికాగలదని తెలుస్తోంది ఇప్పటివరకు జరిగినపని గూర్చి మేయరు కౌన్సిలరు సంతృప్తి ప్రకటించారు

రెడ్ హిల్సు చెరువు నీటి మట్టం యీ దినం 27 49 అడుగులు అయియున్నది ప్రస్తుతం చెరువు నుండి కౌండాయిట్ కు కలిపే నీటి గొట్టం పైన 1,49 అడుగులనీరు మాత్రమే చెరువులో ఉంది

(రెడ్ హిల్స్ చెరువులో ఒక పెద్ద మాతిని త్రివ్వించటానికి కార్పొరేషన్ తలపెట్టింది)

జనరలు ఆసుపత్రి వద్ద రోడ్డు రవాణా ఏర్పాట్లు

మద్రాసు, మే 2: మద్రాసు ప్రభుత్వంవారు ఈ విధంగా ప్రకటిస్తున్నారు:-జనరలు ఆసుపత్రి నుండు ట్రాంమార్గానికి రిపేర్లు జరుగుతున్నందువల్ల ఈమధ్య కొన్ని రోజులనుంచి ఒకేదారి రవాణా ఏర్పాటుచేయబలసి వచ్చింది ఈ ఒకేదారి రవాణాను కొనసాగించాలంటే పద్దా అన్న సమస్యను ప్రభుత్వం ఆలోచించినమీదట దిగువ నిర్ణయానికి వచ్చింది జనరలు ఆసుపత్రి నుండు, స్టాన్లి వంతెనమీద ట్రాంమార్గానికి మరామత్తులు ముగిసే వరకూ ఒకేదారి రవాణా కొనసాగించాలనీ అంతకాకుండా పాయంత్రం 6-30 నుండలు 9 గంటలవరకూ మాత్రమే ఉంటుంది మిగిలిన సమయాల్లో ముందువలెనే రెండుమార్గాలనుండారవాణా జరుగుతుంది ఈ కొత్త మార్పులను ప్రజలకు తెలియజేయడానికి కొన్ని ముఖ్యమైన స్థలాల్లో బోర్డులను నెలకొల్పు నలసింధిగా ప్రభుత్వం రవాణాశాఖ కారులకు తెలియజేసింది.

ప్రస్తుతం ట్రాంమార్గానికి జరుగుతున్న మరామత్తులు బహుశా జూన్ నెలాఖరుకు పూర్తిఅవుతవి అని పూర్తి కాగానే ఏవో కొద్ది మార్పులతప్ప యథాప్రకారం రెండు మార్గాలరవాణా తిరిగి ప్రవేశ పెట్టబడుతుంది ఈమార్పులప్రకారం ఇకముందు పూనమలి హైరోడ్డుమీద నుండి వచ్చే రవాణా కుడి ప్రక్కకు పాస్లీ బ్రిడ్జిమీదకు పోడానికి వీలుండదు సెంట్రల్ స్టేషనునుండి, వాల్ టాక్సురోడ్డు మీకాలో వీధుల నుండి వచ్చే బస్సులు వగైరా రవాణా కుడిప్రక్కకు తిరగడానికి వీల్లేదు ఈ రోడ్డునుండా వచ్చే బస్సులు వగైరా ఎడమకు తిరిగి మెడికల్ కాలేజీ ముందున్న పోలీసు గొడుగువరకు వెళ్ళాక అను వైన మార్గాని పోవచ్చు మెడికలు కాలేజ పోలీసు గొడుగు మీదుగాగాక వచ్చే బస్సులు వగైరా కుడితిరిగి మిన్టుమిధి, వాల్ టాక్సురోడ్డు, సెంట్రల్ స్టేషనులకు పోవచ్చును

రైల్వేస్టేషనులలో నీటిసప్లయి

మద్రాసు, మే 1: దక్షిణ రైల్వే ప్రజా పని పంథ అధికారులు యీల్లా తెలుపుతున్నారు

దక్షిణ రైల్వేవారు యిదివరకు కర్నూలుజిల్లాలో మా కాక్ పూరు రోడు గిద్దలూరు కంభం స్టేషనులలో ఏప్రిల్ 28 వ తేదీనుండి ఊరిప్రజలకు నీటిని ఉచితముగా రవాణాచేసి సప్లయి చేయుటకు గావించిన ఏర్పాటుగాక యిప్పుడు ఏప్రిల్ 30 నుండి కడపజిల్లాలో రాజంపేట యర్రగుంట్ల స్టేషనులలో కూడా నీటిసప్లయికి అట్టి ఏర్పాట్లు చేసియున్నారు.

తూ॥ కృష్ణా కాంగ్రెసుసంఘం

బందరు, మే 1: తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసుసంఘ సర్వసభ్య సమావేశం యీ నెల 5 వ తేదీన సంఘ కార్యాలయంలో జరుగును

తూర్పు కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం మే 5 వ తేదీ పదకు సంఘ కార్యాలయంలో జరుగును అ జిల్లా జాపాయంత్రం 4 గంటలకు బందరు తాలూకా యువజన కాంగ్రెసు కార్యాలయంలో రాయలసీమ క్షామ నివారణ సంఘ సమావేశం జరుగును

విజయవాడ వేరుశనగ పుగాకు ధరలు

విజయవాడ ఏప్రిల్ 30: పుగాకు: 2 వ గ్రేడ్ రు 820 నుండి 590 వరకు, 3 వ గ్రేడు రు 840 నుండి 600 వరకు, 5 వ గ్రేడు రు 100 నుండి 260 వరకు, 6 వ గ్రేడు రు 80 నుండి 250 వరకు, 8 వ గ్రేడు రు 40 నుండి 80 వరకు, వేరుశనగకాయ 500 పౌనుల పుట్టి 90 వస్తు 581 పౌనులు రు 186.

పార్లమెంటు సమావేశం: జూలై ఆఖరువరకు

ఢిల్లీ, మే 1: మే 13 తేదీని ఇండియా పార్లమెంటు దిగువ సభ ప్రజాప్రతినిధుల సభ సమావేశము ప్రారంభమవుతుంది ఈ సమావేశము జూలై మాసాంతమువరకు జరుగుతుందని ప్రస్తుతము నిర్ణయింపబడిన కార్యక్రమమునుబట్టి తెలియుచున్నది రైల్వే బడ్జెటు, జంరలు రెవెన్యూ బడ్జెటు యీ సమావేశములో ఆమోదింపబడవలసియున్నది ప్రభుత్వ ప్రతిపాదిత చట్టములు తీర్మానములు చర్చించదగినవి 23 రోజులు ప్రత్యేకింపబడినవి

మే 16 తేదీని ఎనుబదవ దిగువసభల జాయింటు సమావేశములో ఉదయము 10-45 గంటలకు పార్లమెంటు భవనపు సెంట్రలు హాలులో ఉపన్యసిస్తారు ప్రెసిడెంటు ఈ కార్యక్రమంతో పార్లమెంటు భవనానికి వస్తారు స్పీకరున్నూ ఎగువ సభాధ్యక్షుడును యీ ఊరేగింపులో పాల్గొంటారు ప్రెసిడెంటుయొక్క ఉపన్యాసం ముగిసిన అరగంటకు పీమ్మట ప్రజాప్రతినిధి సభయున్నూ, కౌన్సిలు ఆఫ్ స్టేట్సు సభయున్నూ వేర్వేరుగా సమావేశమవుతాయి. ప్రభుత్వసభ్య వ్యవహార కార్యక్రమము కొంతి రెండు సభలలోనూ జరుగుతుంది. ప్రెసిడెంటు చెప్పిన ఉపన్యాసముయొక్క ప్రతులు సభ్యులకు పార్లమెంటు కార్యదర్శి సమర్పిస్తాడు అప్పుడే సభా వ్యవహార కాండకు సంబంధించి రికార్డుగా పరిగణింపబడును. మే 19 తేదీ మొదలుకొని 8 దినములు ప్రెసిడెంటు యొక్క ఉపన్యాసమును పార్లమెంటు దర్శిస్తుంది

జనరలు రెవిన్యూ బడ్జెటుగాని రైల్వే బడ్జెటుగానీ సాయంకాలము రగంటసేపటిలో నివేదించడం ఆచారం. కాని యీసారి యీ రెండు బడ్జెటులను మధ్యప్రశ్న ప్రశ్నోత్తరములు కలపం కొరకు నివేదించడమునుకను. మే 22 తేదీని రైల్వేబడ్జెటును రైల్వేమంత్రి నివేదిస్తాడు మే 23 తేదీని ఖజానా మంత్రి జనరలు రెవిన్యూ బడ్జెటును నివేదిస్తాడు

బడ్జెటు ఉపన్యాసం ఆయిన పిమ్మట మూలు పద్ధతి ప్రకారముగా ఆనాటికి పార్లమెంటులో చర్చ ఏమీ జరగదు. మరునాటి సభలో బడ్జెటు చర్చ ప్రారంభింప బడుతుంది

మే 26 తేదీ 27 తేదీలయందు రైల్వే బడ్జెటు పై స్థూలచర్చ జరుగుతుంది మే 29, 30 జూను 2 తేదీ 3 తేదీలయందు రైల్వేబడ్జెటు పైస్థూలచర్చ జరుగుతుంది అనంతరం రైల్వే బడ్జెటులోని వేర్వేరు పద్దులగూర్చి 8 రోజులు చర్చ జరుగుతుంది జూను 9 తేదీనుంచి మూడు జనరలవరకు జనరలు బడ్జెటు యొక్క పద్దులు వేర్వేరుగా చర్చింపబడును ఈ 8 జనరలలో 15 రోజులు మాత్రమే సభ జరుగుతుంది

ప్రభుత్వ ప్రతిపాదితములను బిల్లులు తీర్మానములు జూలైనెలలో చర్చింపబడును. అనధికార సభ్యుల తీర్మానములను జూలై 7వ తేదీయున్నూ అనధికారసభ్యుల బిల్లులను జూలై 16 తేదీయున్నూ ప్రత్యేకింపబడినవి

ఈ సమావేశములో అధికారపక్ష బిల్లులు 55 వరకు ప్రతిపాదింపబడును ఇన్నిబిల్లులు ఉండడానికి కారణమేమిటంటే వచ్చిన పార్లమెంటు రద్దు అయినందువల్ల ఆ పార్లమెంటులో చర్చింపబడుతూ నిల్వలోఉన్న బిల్లులను తాజాగా తిరిగి యీ పార్లమెంటులో ప్రతిపాదించాలి

నాగార్జున కొండకు రివెన్యూ మంత్రి రాక

విజయవాడ, మే 1: రెవిన్యూ మంత్రి మాణిక్యవేలు నాయకరుగారు నిన్న ఉదయం నాగార్జున కొండ దర్శించారు శాత్రాశిల్పాలను, స్తూపశిథిలాలను అక్కడి మ్యూజియం క్యూరేటరు మానిడీ పూడి వెంకటేశ్వరరావుగారు మంత్రిగారికి చూపించారు

వందకొండ రిజర్వాయరు స్థలములో నాగార్జున కొండ మ్యూజియం ప్రాంతము కూడా మునిగి పోగలదని, కొబట్టి వెంటనే తిరిగి చర్యతీసుకొని నాగార్జున శిథిలాలను భద్రపరచటానికి ఏర్పాట్లు చేయవలసినదని శ్రీంద్రప్రభుత్వానికి పురాతత్వశాఖ డైరెక్టరు జనరలు వారినట్లు నివేదనయింగా తెలుస్తున్నది. (స్థ వి)

నర్సారావుపేట పురపాలక సంఘం విన్నపం

నర్సారావుపేట, ఏప్రిల్ 30 రెవిన్యూమంత్రి మాణిక్యవేలు నాయకర్ గారు నిన్న ఉదయం ఇక్కడికి వచ్చారు ఈ పురపాలక సంఘంవారు వారికొక విజ్ఞప్తిపత్రం సమర్పించారు అందులో, ఈ పట్టణంలో నీటి యెద్దడి వివరించి, వర్కింగుటెంటు వాటరుస్కీములలో ఈ పట్టణానికి కేటాయింపు వుండగా, ప్రభుత్వం తెలుపకుండానే 12 వ స్థానమిచ్చారనీ, తిరిగివెయ్యర్ ప్రయారటీ యివ్వాలని కోరారు జిల్లాలోని పల్లపు తాలూకాలనుంచీ, కృష్ణా, గోదావరి జిల్లాలనుంచీ ఆహార పదార్థాలు తెప్పుకోవానికి వీలుగా మూవుమెంటు కంట్రోలు తొలగించాలన్నారు. కరువు కాళ్ళకు తగిన కారణం కలిగించే ప్రాజెక్టులు కట్టించాలని కోరారు మంత్రిగారు తగు రీతిగా జవాబు చెప్పారు. (స్వ వి)

హైదరాబాదులో 'మే' దినోత్సవాలు

హైదరాబాదు, మే 1: హైదరాబాదు పారిశ్రామిక కార్మికులు ఇవాళ 'మే' దినోత్సవం యథావిధిగా జరిపారు పంస్థాన మజ్దూర్ సంఘంయాజమాన్యాన ఉదయం బహుళ్యండైనవి ఊరేగింపు జరిగింది 10 వేలమందికి పైగా అందులో పాల్గొన్నారు టంకాల ఆవరణంనుంచి బయలు దేరిన ఊరేగింపు నగరంలోని ముఖ్యవీధులనుండా వెళ్లి వెళ్లి చివరకు రఘునాథ బాగ్ చేరుకొంది అక్కడ పెద్దసభ జరిగింది మజ్దూర్ సంఘం అధ్యక్షుడు మహాదేవ సింగుగారు మాట్లాడుతూ, సమైక్యతతో సంఘటితం కమన్మి కార్మికులనుకోరారు ఏకకంఠంతో విన్నవించుకొన్నప్పుడే వారి కోరికలు నెరవేరవని నిష్కర్షగా చెప్పారు

పరిశ్రమల్లో 'మే' డే ఉద్బోధ

మే దినోత్సవ సంబంధంగా ఇవాళ పరిశ్రమలలో జరిగిన కార్మిక సభయందు మాట్

తప్పిపోయినది

పత్యవతి, వయసు 47, విజవాడ స్టాటుఫారమునందు ఏప్రిల్ 27-వ తేదీన కప్పిపోయినది. వ్యాధి వలన మనో దౌర్బల్యము కలిగినది. ఛామనచాయ, పొట్టి, సన్నము, ఆలుపచ్చని చీర, తెల్ల రవికెలు ధరించియున్నది. ఒక జతి గాజులు కలవు. తలవెంట్రుకలు పగలు కొనియున్నవి. ఎవరికైనా ఈ యమ్ యమ్ సు బ్బారావు, పోలవరము (వయా కొవ్వూరు) పోస్టు గోదావరి జిల్లా కి తెలిపి మహానుభావులు యశస్సు బహుమతి పొందగోరుచున్నాను.

రంగులు, రసాయనములు

ధరలు తగ్గింపబడినవి. కొత్త స్టాకులు. జాగ్రత్త గ్యారంటీ. నూలు, సిల్కు, ప్రత్తి గుడ్డలు, చర్మము, అగ్గిపెట్టెలు, రబ్బరు, రాళ్ళు, కాగితము, సబ్బు ఇంకాలు, పరిశ్రమలకు ఉపయోగించునవి. ఆర్డర్లు పంపగోరెదను

Hydros 1/7 Congo 1/12
Aneline salt 0/15/6
S U U DESHI
యస్ యస్ అండ్ కో
70, వడ్ గాడీ, బొంబాయి-8

పెండరు నోటీసు

అదంట పంచాయితీ ఆఫీసు

పశ్చిమ గోదావరి జిల్లా.

ఈ పంచాయితీ ఏరియాలో యీ దిగువ చూపబడిన పనులు చేయుటకుగాను నీలు వేయబడిన పెండరు యీ దిగువ సంతకము చేసిన వారికే అదంట పంచాయితీ ఆఫీసులో 5—5—1952 తేదీ సాయంకాలము 4 గంటలవరకు అందుకొనవలెను ప్రతి పెండరుతోపాటు రు 400/-లు ధరావతు పైకము చెల్లించవలెను. పెండరు షరతులు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పనుల వివరము: పంచాయితీ వారి పడమర రామగుండెము చెరువులో నాలుగు స్థలములలో నాలుగు సిమెంటు చిడీల రేవులు కట్టుట. రేవు ఒకటికి ఎస్టిమేటు : మొత్తము రు 2000/-

యస్ యస్ అభిషేకమ్,
స్పెషల్ ఆఫీసరు

పారిశ్రామిక, వాణిజ్యశాఖ, మద్రాసు

కొత్తగూడెం కరకట్ట ఇన్‌స్టిట్యూటు వద్ద పల్చు తయారు చేయుటలో శిక్షణ పొందుటకు దరఖాస్తులు కోరడమైనది. విద్యార్థులు వివరణముగ యస్ యస్ యల్. సి. పాసయి ఉండవలెను. శిక్షణతరగతి ఇరవైమందుకు 1952 జూన్ మొదటివారమున ప్రారంభమై ఒక సంవత్సరము ఉండును. దరఖాస్తులు పాలకుడు, కరకట్ట ఇన్‌స్టిట్యూటు, కొత్తగూడెం వద్దనుండు పొందవచ్చును. దరఖాస్తులకు తుది తేది 1-6-1952

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ & కామర్సు, మద్రాసు

సి జే షేత్,
బందరువీధి, మద్రాసు 1

బహిష్కు

ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా, "మజాకి శేవని"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా మలబంధం బహిష్కు అవస్థను అమోఘంగా వదిలిస్తుంది. కాంప్లెక్స్ వ్రాసి ఇస్తాము. గవర్నమెంటు రిజిస్టర్డ్. గ్యారంటీడ్ రు 6-0-0

"దంపత్-సుఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది. నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు 3-0-0.

పి పి. అదు 14 తాత్కాలిక వ్యక్తం శక్తి "మదన విలాస్ రసాయనం" నిర్వీర్యతను, నరాల దౌర్బల్యం శక్తి హీనత మందగొట్టుతనం మున్నగు బాధలని అత్యద్భుతంగా పారదోలుతుంది 75 జాబులు ఉపయోగిస్తేచాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి వెల రు 3-0-0

జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను

KAVIRAJ C KABYATIRTHA
79, cornwallis street Calcutta 6.

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thamba Chetty Street, Madras.

చిత్తూరుకు ప్రకాశం పంతులుగారి రాక

క్షామ పరిస్థితి గురించి స్థానికులతో చర్చ

చిత్తూరు, ఏప్రిల్ 29: టంగుటూరి ప్రకాశంపంతులుగారు నిన్న మదరాసులో బయలుదేరి ఈ పూటమీదుగా కడపజిల్లా రాయచోటివెళ్లి రాత్రి యచ్చట ప్రముఖులతో సంప్రతించి, యీ ఉదయం తిరిగి ఇక్కడికి వచ్చారు. ఈ సాయంత్రం ఈ పట్టణంలోనూ తాలూకాలోనూ, జిల్లాలోనూ నీటి ఎద్దడి, క్షామపరిస్థితులనుగురించి చిత్తూరు కె ఎమ్ పి పార్టీ ప్రముఖులు, ఆర్. వెంకటరెడ్డి, ఎమ్ కృష్ణమాచారు, కె సి. వంకటరాజు, కె నరసింహాచారు, సుబ్బ రామ దాసు, బి గోవిందురెడ్డి, బల్లాంగారు, గోవిందురెడ్డి, మొదలగువారితోను, పత్రికా విలేఖర్లతోను చర్చజరిపారు. ఈ పట్టణంలో నీటిఇబ్బంది నానాటికి ఎక్కువవుతున్నదని, తాలూకాలో ఇప్పుడు జరుపుచున్న క్షామ నివారణ పనులు కొంతికొనసుటకుముంగుజరిపినటయితే ఇంతిటి విషమపరిస్థితి సంభవించేదికాదనీ వారాపంతులుగారికి తెలిపారు

తరువాత పి చిన్నమరెడ్డి (ఎం ఎల్. ఏ) గారు పంతులుగారిని దర్శించారు. ఉభయులు కొంతసేపు ఇష్టాగోష్ఠిగ మాట్లాడుకొన్నారు

పిమ్మట పంతులుగారు మదరాసు వెళ్లిపోయారు (స్వ వి)

పల్నాటి క్షామనివారణ

ఉదారుల సహాయం: ఆలపాటి వెంకట్రామయ్యగారి కృషి

పల్నాటి క్షామపీడితుల సహాయార్థం గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు ఆలపాటి వెంకట్రామయ్యగారు ధనధాన్యాది రూ మములలో, ఆయా గ్రామములందు విరాళాలు సేకరణకు కృషి చేస్తున్నారు. కోడిరెడ్డిపాలెంలో భవనం బలరామిరెడ్డి, వెంకటరెడ్డిగారు 49 బస్తాల ధాన్యం యిచ్చారు వేటపాలెంలో కోవూరు ఆంజనేయులు గ్రామముతిరస్కరణ 28 బస్తాలిచ్చారు పడిగడ్డపాలెంలో కూనపరెడ్డి రాఘవయ్యగారు 12 బస్తాలిచ్చారు చుండూరులో గాదె జాగర్లమూడి రెడ్డిగారు గ్రామం తరఫున 80 బస్తాలు, జాగర్లమూడిలో పొలదుగు సాంబశివరావు, కొత్త కృష్ణయ్యగార్లు వసూలు చేసి గ్రామము తరఫున 25 బస్తాలు, రేపల్లెతాలూకా, పింగుపాలెం తరఫున వెనిగళ్ల నారాయణగారు, యార్లగడ్డ రాఘవయ్యగారు 50 బస్తాలిచ్చారు యీ మొత్తమును వినుకొండతాలూకా వసూళ్లు పాలెం ఫిర్కాలో గుంటపాలెం, పిటుంబండ, వయ్యకళు, గంజిశేంద్రాలకున్నూ, యీరూరు ఫిర్కాలో ఖమదపాలెం, కొచ్చెర్ల, గంజిశేంద్రాలకున్నూ పంపుటకు ఏర్పాటు జరిగినది. వినుకొండ తాలూకాకు ముత్తినేని కోటయ్య, బందా సుబ్బారావుగార్ల పరంగా ధాన్యం పంపబడుచున్నది పల్నాడు తాలూకాకు యస్ పీ తాతారావు రెడ్డి, బి అదినారాయణగార్ల పరంగా పశాయ మందచేయ బడుచున్నది యిప్పటికి పిరికృషి ఫలితం గా 3104 బస్తాల ధాన్యం పల్నాడు వినుకొండ తాలూకాలకు అందచేయ బడుచున్నది

పల్నాడులో బాధితులకు ఖద్దరు పరిశ్రమావకాశం

మాచెర్ల, ఏప్రిల్ 30 గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షుడు, కార్యదర్శులు సుద్రం మల్లయ్య, అక్కల కోటయ్యగార్లు ఇలా తెలియ చేయుచున్నారు: క్షామప్రాంతమైన పల్నాడులో నిరుద్యోగులైన క్షామబాధితులకు పనికల్పించుటకుగాను, ఖద్దరు పరిశ్రమ ఎంతో ఉపయోగించును కరువు పనులలో ఖద్దరుకు ప్రాధాన్యం యిచ్చి కావలసిన ఏకులను సప్లయిచేయాలి ఖాది అభివృద్ధి ఉత్తరువును ప్రభుత్వము వెంటనే సవరించి పనుకు చేనేతపనివారలు స్వతంత్రముగా ఖద్దరు ఉత్పత్తిచేసి అమ్ముకొనుటకు అవకాశము ఇవ్వవలెను.

రాయలసీమ క్షామనివారణకు నటుల సహాయం

ఆంధ్రదేశంలో యింతవరకు 37,000 రూ. లవసూలు

భీమవరం, ఏప్రిల్ 30: ది నేపథలో ఆరు ధియేటర్లవారు శ్రీ యస్ టి రామారావు, శ్రీ పెకేటి శివరాం, శ్రీమతి జి సరలక్ష్మిగార్ల బృందముతో మంగళవారం రోజున "కరవులోజులు" దారిపయోగేదాన్యయ అను నాటికలు ప్రదర్శించిరి ఈనాటికలపేరుతో ఆంధ్రదేశమొత్తములో రూ 87,000 లు సంపాదించి రాయలసీమ నిధికి యిచ్చారు

భీమవరంలో యీనాటికల ప్రదర్శనల్లో రు. 2,190 నుండి, 107, ధాన్యపుబస్తాలును వసూలుయినవి శ్రీ గన్నాబత్తులతాత, శ్రీకృష్ణమూర్తి చౌదరిగార్లు బంగారపు వుంగరములు భిక్షకై వచ్చిన శ్రీ యస్ టి. రామారావుగారికి సమర్పించారు. జిల్లా ముఖ్యులు శ్రీవి కాశీశ్వరరావుగారి ఆధ్వర్యతనుయీనాటికలు ప్రదర్శింపబడినవి రాయలసీమ క్షామమును గురించి శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజు, శ్రీ పోతూరి తోగయ్య ఇంకా అనేకులు మాట్లాడిరి. ఈనాటికసంఘము యొక్క ఆర్గనైజర్లు యీ నాటికలు ప్రదర్శించుటకు పేనిమూళ్లు యిచ్చినందుకు శ్రీశ్యామిజీహోలు ప్రాపయిటరు గారైన శ్రీవాలి వెంకటస్వామిగారికి కొనియాడారు. శ్రీభూపతిరాజు సుబ్బరాజుగారు, యమ్ యల్ ఎ రాయలసీమ క్షామనిధికి డబ్బును ధాన్యమును యిచ్చి పురజనులను పొగిడారు

రాయలసీమకు తెలంగాణా సహాయం

హైదరాబాదు, ఏప్రిల్ 28 ఆంధ్ర సారస్వతి పరిషత్తు అధ్యక్షులు దేవులపల్లి రామానుజరావుగారు, ఉపాధ్యక్షులు నూకల వెంకట్రెడ్డిగారు, ప్రధాన కార్యదర్శి పులిజాల హనుమంతరావుగారు, సహాయ కార్యదర్శులు గడియారం రామకృష్ణశర్మ, దాశరథి కృష్ణమాచార్యులు గారు యిట్లు ప్రకటించినట్లున్నారు

ఆంధ్రోడి పోదులకు రాయలసీమ వారు క్షామపీడితులై బాధపడుచున్నారు క్షామపీడిత ప్రదేశముయొక్క అవరణ పేరు గుచున్నదే కాని తీర్చుట లేదు హైదరాబాదు రాష్ట్రీయులు సుఖముగా తెలంగాణావారు రాయలసీమవారిని యీ ఆపదలో యథాశక్తి ఆదుకొనుట వారి ధర్మమైయున్నది ఇప్పటికే విలంబన జరిగినది ఆలస్యము లేకుండా జేశీయులందరు పరిషత్తు కార్యకర్తలు, దేశసేవకులు యథాశక్తి రాయలసీమ నిధిని ప్రోత్సుచేసి అందజేయగలరని కోరుచున్నాము ఆంధ్ర సారస్వతి పరిషత్తు రాయలసీమవాసుల పట్ల తమ హృదయ పూర్వకమైన సానుభూతి ప్రకటించును 101 రు పంపుచున్నది విరాటపర్వముతో ఆంధ్రసారస్వతిమునకు సేవనసేసిన సీమపై వరుణదేవుడు దయా వృష్టి కురిపించుగాత

పెదనందిపాడు హైస్కూలు ఉపాధ్యాయులవిద్యార్థులవిరాళం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీవారు యేర్పాటుచేసిన రాయలసీమ క్షామనివారణ నిధికి అందచేయ వలసినదిగా కోరుతూ పెదనందిపాడు బోర్డు హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు 140/- లను ఆంధ్ర పత్రికా కార్యాలయానికి పంపించారు.

తెనాలి ఆర్ ఎస్. ఎస్. రాయలసీమ విరాళములు

తెనాలితాలూకా రాయలసీమ సహాయసమితివారు దంతిలూరు గ్రామంలో వసూలుచేసిన ధాన్యం విరాళాలు వేమూరు శ్రీనివాసశాస్త్రి 1 బస్తా, పుచ్చా వెంకట్రామయ్య 1 బ, పుచ్చా వెంకట కృష్ణయ్య 1 బ, నృత్తింటి అంజనేయులు 1 బ, పుచ్చా వరదరామకృష్ణయ్య 1 బ, పుచ్చా చంద్రమౌళిశాస్త్రి 1 బ, పుచ్చా అంజనేయులు 1 బ, పుచ్చా లక్ష్మీనారాయణశాస్త్రి 1 బ, పుచ్చా పూర్ణయ్యశాస్త్రి 1 బ, టి. వి. ఎస్. యల్ నరసింహశాస్త్రి ½ బ, పల్లపోతుపుల్లయ్య ½ బ, ధనము 14-0-0 వెనుక 4 మానికలు

లోక్ పార్టీ క్షామనిధికి ఆముదాల్లంక గ్రామస్థుల విరాళం

చిల్లపల్లి, ఏప్రిల్ 29. దివితాలూకా ఆముదాలలంక గ్రామస్థులు రాయలసీమ క్షామనివారణ సంస్థ్యాక్షుతరాలయిన శ్రీమతి భారతీ రంగారావికి 260 రూపాయల నిధిని సమర్పించారు

విజయనగరం ఆర్ ఎస్ ఎస్ వసూళ్ళు

విజయనగరం, ఏప్రిల్ 29 స్థానిక ఆర్. ఎస్. ఎస్. రాయలసీమ సహాయక సమితి వేసు సమావేశం అయితాము చేటివరకూ వసూలుచేసిన రూ 1,000/- వెంటనే విజయవాడలోని శేంద్రపంథానికి పంపుటకు తీర్మానించారు. ఈధనంతో రాయలసీమలో యీసంఘంవారు జడ పుతున్న గంజిశేంద్రాల ద్వారా క్షామ బాధితులకు సహాయం చేస్తారు.

వసూళ్ళవివరం బొడ్డపీతారామస్వామి గారు 58, యస్. యస్ బి లంచ్ హోమ్ 50, ఒమ్మి సత్యానారాయణు 40, వినాయక్ రామచంద్ అండ్ కో 25, అంబికా ఫ్రూట్ మర్చెంట్స్ అండ్ కో, రామచంద్ యస్ యల్ సధానీనాయుడు, పరకు రాం దౌలత్ రామ్, హాజీ హుల్లీ హాజీ జహూర్ మూర్ మహమ్మద్, హిందూస్థాన్ జనరల్ ప్రొడ్యూస్ లిమిటెడ్, పల్లిపల్లి వీరభద్రస్వామి, సేట్ సంగ్ మిల్ లూనిదాసింగ్, చంద్రకాంత్ ఉమాశంకర్ కేమ్‌చంద్ హేమ్‌చంద్ అండ్ కో, ఆకాశపు అన్నప్ప అండ్ బదన్సు, ఉపిరికల పోసుబత్తి జానకయ్య, పెంటపాటి రామరాజుగారి చిన్న వెంకన్న హలు కుంచండ్ జూట్ మిల్స్ కంపెనీ, బొబ్బిలి శెట్టి రామారావు పెద్ద అప్పలస్వామి, బి వెంకటరావు, యాస్టుయిండియా కమర్షియల్ బ్యాంకు తరా రూ 21, ఆలవిలి తాతియ్య, పి పత్యనారాయణ, పి హెచ్. నరసంహామూర్తి, ఎస్ తుక్కయ్య అండ్ సన్సు, హాజీపూహార్ హాజీ జహూర్ మూర్ మహమ్మద్ గార్లు తలా రు 20, కవల అప్పలరాజు, కరాచీ స్టోర్సు, మండవిలి, రామచంద్రరావు, పుచ్చల ముఖలింగం, పుచ్చల నీరభద్రస్వామి, పుచ్చల అప్పలరాజు, పుచ్చల వీరేశలింగంగారు తలా రూ 11, యస్ బి సూర్యనారాయణ మూర్తి, మలబార్ హిందూ రెసిరెంటు, వినోదాల ఘాట్ కాఫీహోటల్ తలా రూ 10, బూర గురువులుగారు రూ 8, చెక్కా రామారావు, జి. వెంకటరావు, కె లక్ష్మణమూర్తి, వచ్చా దలపతిరావు, కంచర్ల సీతారామస్వామిగారి కుమారుడు, పి వెంకన్న, దేవిలిలాస్ కాఫీ క్లబ్, పొతీరాం హనుమాన్ ప్రసాద్, యస్. మురళీధర్, పి. పాపారావు, సత్యనారాయణ, యస్. అన్నాజీరావు, మురళీకృష్ణ, ధారా గౌరీశలింగం కె వి కె ప్రసాదం, యస్ విశ్వనాథం, మాటూరి ప్రకాశలింగం, కందర్ప వాసుదేవరావు, బచ్చు శ్రీరామమూర్తి, పెంటపాటి ముత్యాలు, పెంటపాటి రామారావుగార్లు తలా రూ/- వి. యల్ యస్ సుప్తగారు 8-4-0 ఎ. వి కృష్ణ, ఎ వి రాజాగార్లు చెరో రూ 8/- లు ఎ మలపరాజు, పి వెంకటేశ్వరరావు, కె. వి. కె రాజా కొయ్యని బంగారమ్మ, సువర్ణ వెంకటరావు, వి వెంకటరావు, కె సూర్యనారాయణ, బూర రామకృష్ణమూర్తి, కె. రామశర్మ, కె ఎ. రాజారావుగార్లు తలా రూ. 2/- ఆపి. మహేశ్వరరావు, గంటి వెంకబ అప్పారావు అప్పకన్నంనాయుడు, సుబ్బపరపు జమ్ముమాయుడు, వి. హెచ్, సుబ్బారాయుడు, యస్. యస్ నరసింహారావు, కె యస్ పద్మాసిరాజు జి రాజబోపాలరావు, యం కృష్ణమూర్తి సి. డి జగన్నాథరావు, పి వెంకటరాజు, కె. పురుషోత్తమరావు, పామిల సత్యనారాయణ, యస్. యస్. రాజు యస్, వి. రామారావు, యస్ కామేశ్వరరావు, సి, బి. టి సుందరం, వి అప్పారావు, కె వెంకటరమణయ్య, ధ్వారం వెంకటస్వామి నాయుడు, పోకల పసుసుకుమూరు, యమ్ రామకృష్ణారావు, పి హెచ్. యస్ మూర్తి, ఆర్. చిదంబరం, కె వి. యస్. రాజు, ఎ భాస్కరశాస్త్రి, టి. అప్పారావు, యమ్. వి. యమ్ ప్రకాశరావు, పి ఆర్. రాజు, ఆర్ సూర్యనారాయణ, యస్ టి ఆలకూ సింగరాచారి, యస్ లతీఫ్, వి. వి. యస్. గోపాలరావు, యస్ వెంకటరావు, వి వి. ఆర్ శేర్మ, కె నారాయణ, డి తాతియ్యలు, వి అన్నప్ప శాస్త్రి, పెంటపాటి లక్ష్మణమూర్తి, డి హనుమంతరావు, చుటి శ్రీనివాసరావు, టి పి యస్ ఆర్. ఆచారి, వి జగన్నాథం, బూర వెంకటమ్మ, బూర అప్పలమ్మ, బమ్మిడి అచ్చియ్యమ్మ, గండిబోని నారాయణు, కామేశ్వరరావు, తోలేటి వెంకటరమణమూర్తి, గాజేపల్లి సుందరరావు, అవధానుల సత్యనారాయణ, కె యస్. అవధానం, గరికిపాటి హనుమంతరావు, వయంతి వెంకటకృష్ణయ్య, శాతాచారి, భాసో జి రావు, పైడిపల్లి వెంకటరావు, వెంకటరమణ, ఆర్ జోగారావు, గంగరాజు, పైడ్యనారాయణరావు, జి జి కృష్ణమాచారి, సుద్దాల పత్యాగరావు, వి అంజనేయులు, పి సరిపేంగరావు, అప్పికొండ అప్పారావు, యల్. కొండలరావు, కృష్ణయ్యర్, కె వి రమణయ్య, వి లక్ష్మణస్వామి, పి సూర్యనారాయణ, వి. వెంకయ్య, పి. సూర్యనారాయణ, పి జానకయ్యస్వామి, టి రాజేశ్వరి, డి వి. లక్ష్మీనారాయణ, పి జి కె రాజు, పేరి వెంకటశాస్త్రి, పి. ఎ వి రంగాచారి, తాతా అప్పారావుగార్లు తలా 1/-

కర్నూలుజిల్లా మార్కాపురం, పత్తికొండ తాలూకాల్లో క్షామపరిస్థితి

మంత్రులు శంకరరెడ్డి, సంజీవయ్యగార్ల పర్యటన

కర్నూలు, ఏప్రిల్ 29 మదరాసు స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రి వాయకంటి శంకరరెడ్డి సహకారగృహనిర్మాణశాఖామంత్రి డి సంజీవయ్యగారలు, కర్నూలుజిల్లా క్షామప్రాంతాలలో స్థితిగతులను స్వయంగా తెలుసుకొనే నిమిత్తం పర్యటన ప్రారంభించారు

ఈ ఉభయులూ మొన్న ఉదయం గుత్తిలోదిగి, మధ్యాహ్నం 3 గంటలకు కర్నూలు వచ్చారు మార్గమధ్యమునిప్యాపలిలో శంకరరెడ్డిగారు, మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు గ్రామ హరిజనవాడకువెళ్లి హరిజనుల స్థితిగతులను విచారించారు అటనుండి బయలుదేరి ధోన్ జిల్లాలో అక్కడి గ్రామప్రజల తరఫున పంచాయితీబోర్డు ప్రెసిడెంటు పి వి తిరుమలనాయుడుగారు స్వాగతపత్రం సమర్పించారు అనంతరం కొత్తపల్లి గ్రామానికి వెళ్ళారు గ్రామస్థులు, ఎండిపోయిన బావిని మంత్రిగారికి చూపి, యిదిలేస్తే ఈఊరికి మంచినీటిభావి లేదని, చాలాదూరం వెళ్లి మంచినీరు తెచ్చుకొంటున్నామని మంత్రులకు విన్నవించారు వలురి గ్రామం చూచుకొని, మంత్రులు, కర్నూలు వచ్చారు

రహదారి బంగళాలోద్ద జిల్లాకలెక్టరు పి వి మాధవరావు, డిప్యూటీ కలెక్టరు పల్లెల్లా షిరిఫ్, జిల్లా పోలీసుసూపరింటెండెంటు అప్పదేవ్యామి పిళ్ళేగారలు, పట్టణప్రముఖులు మంత్రులకు స్వాగతమిచ్చారు.

సాయంత్రం కర్నూలు మున్సిపల్ కౌన్సిలు తరఫున చైర్మన్ మహబూబ్ అలీఖాన్ గారు, సహకార గృహనిర్మాణశాఖామంత్రికి సన్మానపత్రం సమర్పిస్తూ, పట్టణంలో, హరిజనులు, నూతనంగా వచ్చే ఉద్యోగస్తులు యిండులేక పాపాలు అవస్థలుపడుతున్నారని పుట్టి పెరిగిన యీ పట్టణానికి మంత్రిగారు యేకొంచెము సేలుచేసి పాప్రజలు మరువరని విన్నవించారు

కౌన్సిలర్ రామకృష్ణారెడ్డిగారు స్వాగతపత్రం చదివారు. "పట్టణములో అచ్చటచ్చట కొన్ని విశాలమగు ప్రదేశములు గృహనిర్మాణానికి అనువుగా ఉన్నవి అట్టి ప్రదేశములను గురించి ప్రభుత్వమువారి అజ్ఞపై అనేక పొర్లు పట్టికలు పంపినప్పటికీ ప్రభుత్వం యింతవరకు చర్యతీసుకోలేదు పట్టణ ఆరోగ్యమునకు భంగము కాకుండా అలాంటి బయలు ప్రదేశములలో పేదలైన కొట్ల గృహములు కట్టుకొనుటకు వీలైన కొట్ల గృహములు కట్టుకొనుటకు వీలైన కొట్ల గృహములు కట్టుకొనుటకు వీ